ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 573

★★★ Telephone: 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందారేట్లు

	హైదరాబాదు పోస్టు ద్వారా రు. న. పై.	పోస్టు ద్వారా రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

పాల ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి

పాల ఉత్పత్తి దారులు తామే స్వయంగా పాలను విజయవాడ హోటల్ యజమానులకు సప్లయి చేసేటందుకు సదరు పాలను కొనుటకు తగిన ఏర్పాట్లు చేయబడును.

సంప్రదింపుల సమయం: ప్రతిరోజు సా॥ 4 నుండి 6 గం॥వరకు

సంప్రదించవలసిన చిరునామాలు:

1. ప్రెసిడెంట్, విజయవాడ హోటల్ ఓనర్స్ ఎసోసియేషన్, గవర్నరుపేట
2. ఆఫీసు, 42, నార్టుబ్లాక్, కాళేశ్వరరావు మార్కెట్, విజయవాడ-1

సంపుటి 5 :: సంచిక 260 | విజయవాడ, మార్చి 24, 1965 బుధవారం | 6 పేజీలు :: 8 పైసలు

సింహళం ఎన్నికలలో డడ్లీ సేనానాయకే పక్షానికి పైచేయి

ప్రకటించిన ఫలితాలనుబట్టి యునైటెడ్ నేషనల్ పార్టీకి 54, సిరిమావో పక్షానికి 32 స్థానాలు

మిశ్రమ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రుల ఓటమి

కొలంబో, మార్చి 23—

సింహళ ప్రతినిధుల సభలోని 151 స్థానాలకు జరిగిన ఎన్నికలలో 124 స్థానాల ఫలితాలు నేటి మధ్యాహ్నం మూడు గంటల వరకు వెల్లడి కాగా వీటిలో 54 స్థానాలను యునైటెడ్ నేషనల్ పార్టీ గెలుచుకొన్నది.

ఈ ఎన్నికలలో సింహళ ప్రస్తుత ప్రధాని శ్రీమతి సిరిమావో, యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ డడ్లీ సేనానాయకే లిద్దరూ గెలుపొందారు.

నేటి మధ్యాహ్నం మూడుగంటల వరకు తెలిసిన ఫలితాలను బట్టి పార్టీల బలాబలాలీ క్రింది విధంగా వున్నాయి.

మొత్తంసీట్లు : 151; ఫలితాలు ప్రకటించిన స్థానాలు: 124 యునైటెడ్ నేషనల్ పార్టీ : 54, శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ : 32, పెకరల్ పార్టీ: 12. శ్రీ లంక ఫ్రీడమ్ సోషలిస్టుపార్టీ : అయిదు. లంక సమ సమాజ్ పార్టీ: అరు. కమ్యూనిస్టుపార్టీ మూడు. తమిళ కాంగ్రెస్ నూరు, మహాజన్ యిసాల్ పెర్మున : ఒకటి, డాక్టర్ విముక్తి పెరమున : ఒకటి, ఇండిపెండెంట్లు అయిదు.

తనను పార్లమెంటుకు ఎన్నుకొన్నందుకు డడ్లీ సేనానాయకే నేడు తన నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞత తెలుపుతూ, తన శక్తికొంది తాను వారికి సేవచేయగలనన్నారు.

ఇంతవరకు శ్రీలంక ఫ్రీడమ్ పార్టీకి మిశ్రమ ప్రభుత్వంలో దాదాపు భాగస్వామి అయిన లంక సమ సమాజ్ పార్టీకి, మితవాద కమ్యూనిస్టు పార్టీకికలిపి 43 స్థానాలు మాత్రమే వున్నాయి.

మిశ్రమ మంత్రివర్గంలోని యిద్దరు మంత్రులు ఎన్నికలలో ఓడిపోయారు. వీరుగాక మంత్రులు ఎన్నికైనట్టు ప్రకటించారు. ఇంకా యిద్దరి ఎన్నికల వివరాలు వెల్లడి కావలసి వున్నది.

సిరిమావో, డడ్లీ సేనానాయకేల ఎన్నిక

కొలంబో మార్చి 23—సింహళ ఎన్నికలలో ప్రధాని శ్రీమతి సిరిమావో, యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ డడ్లీ సేనానాయకే తమ తమ నియోజక వర్గాలనుంచి ఎన్నికైనట్టు నేడు ప్రకటించారు.

శ్రీమతి సిరిమావో ఎన్నికలలో పోటీ చేయడం యిదే తొలిసారి.

ఆమె తన ప్రత్యర్థి అయిన యునైటెడ్ నేషనల్ పార్టీ అభ్యర్థిని 19 వేల అయిదు వందల ఓట్ల తేడాతో ఓడించింది.

అయితే 1960 లో అనియోజకవర్గమంచి పోటీచేసిన ఆమె పార్టి అభ్యర్థికి యిప్పుడు ఆమెకు వచ్చినవాటి కంటె 2500 ఓట్లు హెచ్చుగా వచ్చాయి.

పోతే డడ్లీ సేనానాయకేకు 1960 నాటి కంటె యిప్పుడు ఎక్కువ ఓట్లు వచ్చాయి.

పార్టీల పరిస్థితి

సింహళ ప్రతినిధుల సభలో గల 151 స్థానాలలో 124 స్థానాల ఫలితాలు నేటి మధ్యాహ్నానికి ప్రకటించారు.

వీటిలో డడ్లీ సేనానాయకే నాయకత్వం వహిస్తున్న యునైటెడ్ నేషనల్ పార్టీకి 54 స్థానాలు వచ్చాయి.

ఇక 19 స్థానాలు వస్తే పార్లమెంటులో ఈ పార్టీకి మెజారిటీ లభ్యం కాగలదు. పోతే శ్రీమతి సిరిమావో నాయకత్వం వహిస్తున్న శ్రీ లంక ఫ్రీడమ్‌పార్టీ నుంచి విడిపోయిన శ్రీ లంక ఫ్రీడమ్ సోషలిస్టు పార్టీ వారు యునైటెడ్ నేషనల్ పార్టీ ఏర్పాటుచేసే ప్రభుత్వాన్ని బలపర్చాలని నిర్ణయించుకొన్నారు.

ఈ పార్టీకి ఈ ఎన్నికలలో యింతవరకు అయిదు స్థానాలు వచ్చాయి.

శ్రీ నందాపై పరువునష్టం దావా

వేసే ప్రతిపాదన కలదని శ్రీ భూపేష్ గుప్తా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23—అతివాద కమ్యూనిస్టులపై తీసుకున్నచర్య విషయంలో కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గత జనవరి ఒకటవ తేదీన చేసిన ప్రసంగంపై కలకత్తా కోర్టులో పరువునష్టం దావా వేయాలన్న ప్రతిపాదన కలదని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ భూపేష్ గుప్తా తెలియజేశారు.

శ్రీ నందా ప్రసంగాన్ని పత్రికా "సమాచార శాఖ" వారు విడుదల చేశారని, ఈ ప్రసంగం "పరువు నష్టం" కలిగించే పద్ధతిలో వున్నదన్న విషయమై అనంతర ప్రశ్న వేసిన సందర్భంలో శ్రీ గుప్తా పై సమాచారాన్ని తెలియజేశారు. పత్రికా సమాచార శాఖ (సి. ఐ. బి) రెండవ ప్రతివాదిగా వుండే అవకాశం కలదా? అని కూడా ఆయన ప్రశ్నించారు.

సమాధానం రాలేదన్న విషయంలో ఉపమంత్రి శ్రీ సి. ఆర్. వట్టాలిరామన్ ప్రకటించిన అభిప్రాయంతో సభాధ్యక్షుడు ఏకీభవించారు.

ఉపమంత్రి శ్రీ సి. ఆర్. వట్టాలిరామన్ తొలుత శ్రీ ఎమ్ ఏ భార్గవా ప్రశ్నకు సమాధాన మిస్తూ, పత్రికా వార్తలను తీసుకొనక పోవడంపై సి. ఐ. బి పై స్వల్ప యిత్తిడులు వచ్చినవని ఆ శాఖ కార్యక్రమాలను మేరుగుపరచే కృషి జరుగుతున్నదని చెప్పారు.

ఆఫ్రో-ఆసియన్ దేశాలకు భారత ప్రతినిధి వర్గాలు

న్యూఢిల్లీ, మార్చి 23 — ఆఫ్రో-ఆసియన్ దేశాలలో చైనా దౌత్య కార్యాలయాల మద్దతుతో పాకిస్తాన్ సాగిస్తున్న ఇండియా వ్యతిరేక ప్రచారం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

పాకిస్తాన్ దౌత్య ప్రతినిధులు ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని ప్రభుత్వం నిత్య జాగరూకతతో పరిశీలిస్తునే వున్నదని, వారి దుష్ప్రచారాన్ని నివ్వెరం చేయడానికి ప్రచారం ద్వారా, అధికార, అనధికార సంప్రతింపుల ద్వారా తాము కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు.

భవిష్యత్తులో ఈ దేశాలలో కొన్నిచోటి ప్రభుత్వ స్థాయి ప్రతినిధివర్గాలను పంపగలమని మంత్రి వెల్లడించారు. ఈ ప్రతినిధి వర్గాలలో పార్లమెంట్ సభ్యులకుకూడా స్థానం వుండగలదని ఆయన అన్నారు.

ఇటీవల హైదరాబాద్‌లో ప్రధాని శాస్త్రికి పౌర సన్మానం జరిపినప్పుడు మేయర్ శ్రీ శ్యామారావు ప్రధానికి చార్‌మినార్ సమానాన్ని బహుమతిగా సమర్పించినప్పటి ఫొటో

మిశ్రమ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రుల ఓటమి

"రాష్ట్రంలో పారిశ్రామిక దృక్పథం పెంపొందాలి"

అప్పుడే ఈ రంగంలో అభివృద్ధి సాధ్యమని అసెంబ్లీలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 23—

మన రాష్ట్రం మొదటినుంచి వ్యాపారక మనస్తత్వానికి అలవాటు పడిందని, పరిశ్రమల విషయంలో మన దృక్పథం యింకా మారితే పారిశ్రామికాభివృద్ధి సాధ్యం కాగలదని మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు అసెంబ్లీలో పరిశ్రమల పద్దుపై చర్చకు సమాధాన మిస్తూ పేర్కొన్నారు.

పరిశ్రమలంటే హోటల్స్, థియేటర్లు, రైస్‌మిల్లులు వెలకొల్పడం వరకు యిప్పుడు మనం అనక్తి చూపుతున్నామని, యిలాంటి మనలో పూర్తిగా పారిశ్రామిక దృక్పథం పెంపొందాలి అయిన అన్నారు.

కేంద్రం ప్రాజెక్టులకోసం కేటాయించే నిధులలో మూడింట రెండు వంతులను ప్రాంతీయ అసమానతల తొలగింపునకు కేటాయించాలని మన రాష్ట్రం పదేపదే కేంద్రానికి సూచించిందని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

ప్రభుత్వానికి బ్లాక్, ప్రయివేట్ రంగాలలో ఒకదాని పట్ల ఒకరకమైన అభిప్రాయం మరొక దాని పట్ల యింకొక అభిప్రాయం లేదని దేనికి ఏ విషయంలో హెచ్చు అవకాశాలుంటే దానిని, ఆ విషయంలో ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ అభిమతమని అయిన అన్నారు.

ఆజాతాహి మిల్స్‌ను ప్రభుత్వ రంగంలోనే వుంచాలన్న నిర్ణయం ఈ దృష్టితో జరిగినదేనని అయిన చెప్పారు.

ఈ మిల్లు ఆధునికీకరణకు యాభై లక్షల రూపాయలు కాగలవని, ఈ సొమ్మునంతను ఒకేసారి పెట్టుబడి పెట్టాలని మొదట్లో సూచన జరిగినదని, ఇంత సొమ్మును ఒకేసారి పెట్టుబడిపెట్టే అవకాశం ప్రభుత్వానికి లేనందున ప్రయివేటు రంగానికి అప్పగించాలన్న అభిప్రాయం కలిగిందనీ అయితే యిప్పుడు దళలవారీగా ఈ సొమ్మును పెట్టుబడి పెట్టవచ్చునని సూచించబడినందున ప్రభుత్వ రంగంలోనే దీనిని వుంచాలన్న నిర్ణయం జరిగినదని అయిన వివరించారు

ఇంకేగాక ఏ ప్రయివేటు పార్టికి దీనిని అప్పగించాలనుకున్నామో ఆ పార్టీ అంత ఉత్సాహంతో ముందుకురాలేదని అయిన చెబుతూ లాభాలువస్తున్నకారణంగా మిల్లును ప్రభుత్వరంగంలోనే వుంచాలని నిర్ణయించినట్టువెలువడిన ప్రకటన చవకబారు ప్రకటనగా పేర్కొన్నారు.

రాష్ట్రం మధ్య వ్యత్యాసాలను తొలగించాలని ఎలా చూస్తున్నామో అలాగే మనరాష్ట్రములో, జిల్లాల మధ్య వ్యత్యాసాలను తొలగించడానికికూడా ప్రభుత్వం యిష్టపడగలదన్నారు.

రాష్ట్రంలో 12 కొత్త పరిశ్రమలు

యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధివర్గంతో జరిగిన చర్చలఫలితంగా మన రాష్ట్రంలో పన్నెండు కొత్త పరిశ్రమలు నెలకొనే సూచన కానవస్తున్నట్టు మంత్రి తెలిపారు.

కాగా ఎగుమతుల అభివృద్ధికి రాష్ట్రాలు కృషి చేయాలని కేంద్రం సూచిస్తున్నదని. అయితే అందుకు తగిన ప్రోత్సాహం యివ్వడం అవసరమని శ్రీ చెన్నారెడ్డి చెబుతూ విదేశీ మారక ద్రవ్యం కేటాయించడం యిందుకు ముఖ్యమన్నారు.

పిలింపరిశ్రమ పనివారికి వేజ్‌బోర్డు ఏర్పాటు

ప్రతిపాదన పరిశీలనలో కలదని శ్రీ సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23—విద్యుచ్ఛక్తి పరిశ్రమలోను, చలనచిత్ర పరిశ్రమలోను, చేనేత పరిశ్రమలోను పనిచేసేవారికి వేజ్ బోర్డులను ఏర్పాటుచేసే విషయం పరిశీలనలో వున్నదని కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య విన్నలోక సభలో చెప్పారు.

రైల్వే ఉద్యోగులకు వేజ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తన మంత్రిత్వ శాఖ సుముఖంగా లేదని కేంద్ర రైల్వే మంత్రి స్పష్టంగా ప్రకటించిన దృష్ట్యా వారికి వేజ్ బోర్డు నియమించాలని పట్టుపట్టు పక్షులు కోరారు.

కేరళ భవితవ్యంపై శుక్రవారం లోకసభలో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23—

కేరళలో రాష్ట్రపతి పరిపాలనను కొనసాగించడమా లేదా అన్న అంశంపై కేంద్ర హోం మంత్రి శ్రీ నందా ఈ నెల 26 వ తేదీన శుక్రవారం నాడు లోక సభలో ఒక ప్రకటన చేయనున్నారు.

కేరళలో రాష్ట్రపతి పాలనను కొనసాగించాలని ప్రభుత్వ నిర్ణయించిట్టు వార్త వచ్చినదని చెబుతూ ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి దృష్టికితెస్తూ కొమ్మిది మంది సభ్యులు నేడు లోక సభలో ఒక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

దీనిపై శ్రీ నందా మాట్లాడుతూ ఈ అంశంపై నిర్దిష్టమయిన ప్రకటనచేయడానికి తనకు మూడు రోజులపాటు వ్యవధి కావాలన్నారు.

అప్పుడు హోం మంత్రి 26 వ తేదీ శుక్రవారం నాడు సభలో ప్రకటన చేయాలని స్పీకర్ శ్రీ హుకుం సింగ్ సూచించారు.

పరిశ్రమలలో చౌకధాన్యం డిపోలు

త్వరలో బిల్లు ప్రతిపాదనకు కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 23 — పరిశ్రమలలో వినియోగదారుల సహకార విక్రయశాలలను, చౌకధాన్యం డిపోలను ప్రారంభించాలని పరిశ్రమలకు కోరే బిల్లును త్వరలోనే ప్రతిపాదించగలమని నేడు రాజ్యసభలో కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

శ్రీ టి. వి. తెంగారి అడిగిన ప్రశ్నకు కార్మికమంత్రి బదులుచెబుతూ, దేశంలో మూడు వందల మంది, అంతకు పైన కార్మికులుగల పారిశ్రామిక సంస్థలు 3576 వరకు వని, అందులో 2196 పరిశ్రమలలో సహకార విక్రయశాలలు, 476 చౌక ధాన్యం డిపోలు పని చేస్తున్నవని తెలియజేశారు

మిగిలిన పారిశ్రామికసంస్థల వారు ఈ పథకాన్ని అమలు పరచడంలో వసతికి, పెట్టుబడికి, ఆహారధాన్యాల సేకరణకు సంబంధించిన చిక్కులు కలవని ప్రభుత్వానికి తెలియ పరచారని మంత్రి అన్నారు.

ఈ షాపులను ఏర్పాటు చేయడానికి తగు ప్రదేశాలు మివ్వవలసిన అవసరాన్ని వారు గుర్తించినట్టు కనిపించడంలేదని, ఈ సంస్థల విషయంలో బిల్లును వర్తింపజేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ సంజీవయ్య వివరించారు.

రైల్వేలు, తంతి, తపాల శాఖవంటి కేంద్ర ప్రభుత్వ శాఖలలో సహకార విక్రయశాలలతోపాటు చౌకధాన్యం డిపోలనుకూడా ప్రారంభించినట్టు కేంద్రకార్మికమంత్రి ప్రకటించారు.

"ఆహార ధాన్యాల దిగుమతి తగ్గించబోము"

నిల్వలను పెంపొందించే దృష్ట్యా ఈ నిర్ణయానికి వచ్చినట్టు మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23—

నిల్వలను పెంపొందించుకొనడానికి మనం యత్నిస్తున్నందున ఆహారదాన్యాల దిగుమతులలో కోత విధించే సంకల్పం లేదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక సభలో తెలిపారు.

కొన్ని ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ దిగుమతి చేసుకున్న గోధుమ ధర తగ్గించే అవకాశం లేదని కూడా స్పష్టం చేశారు.

అంతకుముందు ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ డి ఆర్ భావన్ మాట్లాడుతూ నలభై లక్షల టన్నుల గోధుమను, 20 లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వలో వుంచే ఏర్పాటును పెక్కు సంవత్సరాలపాటు కొనసాగించాలన్నది ప్రభుత్వం అభిప్రాయమన్నారు.

195 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలన్న లక్ష్యాన్ని సాధించడానికి జరుగుతున్న కృషి సంతృప్తికరంగా వున్నదని మొన్న మార్చి 15 వ తేదీ వరకు కేంద్రం స్వయంగా గాని రాష్ట్ర ప్రభుత్వాల ద్వారాగాని 61 లక్షల 64 వేల టన్నుల బియ్యాన్ని సేకరించినదని చెప్పారు.

ఎరువులదిగుమతి

1965-66 సంవత్సరంలో ఎరువుల దిగుమతి పెంచనున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

1965-66 లో మనకు 65 లక్షల టన్నుల ఎరువులు అవసరం కాగలవని అంచనా వేయగా దేశంలో 3.25 లక్షల టన్నుల ఉత్పత్తి కాగలవని భావిస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

ఇక 2.5 లక్షల టన్నుల ఎరువుల దిగుమతికి అప్పుడే ఏర్పాట్లు జరిగినవని. ఇంకా దిగుమతులను హెచ్చించడానికి ఇతర మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తున్నదని ఈ ఏర్పాట్లు కుదిరితే అదనపు గ్రాంట్లకోసం తాము సభ ముందుకు రాగలవని సుబ్రహ్మణ్యం చెప్పారు.

శ్రీ యశపాల్ సింగ్ ప్రశ్నకు ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ డి ఆర్ భావన్ సమాధానమిస్తూ ఎరువుల సేకరణకు ఇప్పుడున్నస్థ స్థానే కేంద్ర ఎరువుల మార్కెటింగ్ సంస్థను నెలకొల్పాలన్న యోచన వున్నదన్నారు.

పోతే ఎరువుల పంపిణీ విషయంలో ఎదురయ్యే స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యలను గురించి విషణుల సంఘం పరిశీలిస్తున్నదని, సమర్థమయిన పంపిణీ ఏర్పాట్లకోసం ఈచర్య ఉద్దేశించబడినదని అన్నారు.

ఈ కమిటీ యింకా తన సిఫార్సులను సంపరలసిందని వున్నదన్నారు.

ఆహారధాన్యాల రవాణాపై కంట్రోల్సు అమలు

ఆహారధాన్యాల రవాణాపై కంట్రోల్స్ పనిచేసే తీరుకుగురించి కేంద్రనేర పరిశోధక సంస్థ ద్వారా దర్యాప్తు జరిపించే ప్రతిపాదన దీ పరిశీలనలోలేదని శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో వివరించారు.

మండలాలలో ఆహారధాన్యాల రవాణా విషయంలోగల కంట్రోల్సును రాజకీయ వేత్తలు, పోలీసులు ఎలా తమ స్వార్థంకోసం వినియోగించుకొంటున్నారో కేంద్ర నేర పరిశోధన సంస్థచేదర్యాప్తుచేస్తాయిరాఅనిశ్రీఎన్. జి. రంగా అడగగా మంత్రిపై సమాధానమిచ్చారు.

అంతకుముందు శ్రీ డి. సి. శర్మ మరికొందరు సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తు గోధుమ రవాణా విషయంలో సందేహాలను కొనసాగించడంపై త్వరలో నిర్ణయం జరగగలదన్నారు.

మండలాలను రద్దుచేయాలని గుజరాత్, మహారాష్ట్ర కోరినవని, ఇతర రాష్ట్రాలు మాత్రం ఈ పద్ధతి కొనసాగాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినవని ఆయన అన్నారు.

వస్తు రూపంలో భూమిశిస్తు వసూలు

రైతులనుంచి భూమిశిస్తును, ఇతర అప్పులను ఆహార ధాన్యాల రూపంలో వసూలు చేయాలన్న ప్రతిపాదన మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో త్రోసిపుచ్చారు.

దీనిని అమలు జరపడంలో బాలాదిక్కులు కాగలవని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఎన్నికలలో ముస్లింలీగ్ గెలుపు

కరాచీ, మార్చి 23— పాకిస్తాన్ అధికార పార్టీ అయిన ముస్లింలీగ్‌కు నేషనల్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో అత్యధిక మెజారిటీ లభించింది.

ముస్లింలీగ్‌కు 114 స్థానాలు. దీనితో పోటీచేసిన సంయుక్త ప్రతిపక్షానికి పద మూడు స్థానాలు లభించాయి.

15 స్థానాలలో లీగ్ అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనట్టు ప్రకటించారు.

13 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిచారు. వీరిలో ముగ్గురు పోటీలేకుండా ఎన్నికైనారు. నేషనల్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌కు నాలుగు సీట్లు లభించాయి.

సంయుక్త ప్రతిపక్షానికి రూర్బు ప్రావిన్సులో 12 స్థానాలు లభించగా సింధు ప్రావిన్సులో ఒక్క సీటు మాత్రమే దక్కింది.

జాతీయ శాసనసభలో ఇప్పటి వరకు సభ్యులుగా వున్న 24 మంది సభ్యులు ఈసారి ఎన్నికలలో ఓడి పోయారు. మొత్తం స్థానాలు 150.

ఇండియా - తూర్పు జర్మనీల మధ్య వాణిజ్యం విస్తరణ

బెర్లిన్, మార్చి 23— సోవియట్ కూటమి దేశాల వాణిజ్యంలో తూర్పు జర్మనీకి ఇండియాది పెద్ద భాగస్వామి కాగలదని యిక్కడి వాణిజ్య విషయాల అధికారి ఒకరు చెప్పారు.

గత సంవత్సరం డిసెంబర్ నెలలో కుదిరిన ఒప్పందాన్ని పురస్కరించుకుని 1965 లో ఉభయ దేశాల మధ్య వాణిజ్యం 4,14,000000 రూపాయల మేరకు వుండగలదని భావించబడుతున్నది.

1963 లో ఈ వాణిజ్యం 24,7000000 రూపాయలున్నది.

బందరు రేవు అభివృద్ధికి రూ. 48 లక్షల పథకం

శాసనసభలో మంత్రి ఎ. సి. ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 23—

బందరు ఓడరేవు అభివృద్ధికి 48 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పథకాన్ని తాత్కాలికంగా రాష్ట్ర చతుర్థ పంచవర్ష ప్రణాళికలో జేర్చినట్టుగా నేడు శాసనసభలో పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

ఈ పథకంలో డాక్‌యార్డు నిర్మాణంకూడా ఉంది. శ్రీ వలవతిరావు ఇచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రిసమాధానం చెప్పారు. ఓడరేవుపథకాన్ని, రైలు విస్తరణ సౌకర్యాలు నాల్గవ ప్రణాళికలో కార్యక్రమంలో ప్రతిపాదించబడినాయని మంత్రి చెప్పారు.

25 లక్షల రూపాయల ఖర్చుతో సామాన్యుల పెంకుటిళ్లు నిర్మించుకొంటారు. "బారే" అభివృద్ధికి పట్టణ సెలకొల్పుతారు "ట్రైడాక్"లను నాలుగుకోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తారు. ప్రస్తుతం ఓడరేవు అభివృద్ధికి కొన్ని పథకాలు పరిశీలనలో ఉన్నాయన్నారు.

హైకేప్ లిమిటెడ్‌నుంచి గిలకలదిండి గ్రామంవరకు రోడ్డును విడమర్చివేసి సిమెంట్ కాంక్రీటు చేస్తారు.

కాకినాడ ప్రభుత్వ పనల నిర్మాణ కేంద్రంలో 144 హార్స్‌పవర్ గల "టగ్" నిర్మాణంలో వుందని మంత్రి తెలిపారు. రెండవ "టగ్" కోసం ప్రయివేట్ పార్టీని కోరాలని ప్రతిపాదించబడింది.

ఈ రెండు "టగ్"ల ఖర్చునుంచి బరువుగల పడవలను ఓడలకు చేర్చడానికి సౌకర్యం సమకూడగలదు.

గిలకలదిండినుంచి కాన్సువిట్‌కు వీడున్నర లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

కాన్సువిట్‌వద్ద రాతి ఓడల ఏర్పాటుకు, నాలుగు కొయ్య కంటెనల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారు.



"హోలీ కాదండి. పెన్‌లో సిరా బోస్తుంటే..."

1965 మార్చి 24 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
ఫాల్గుణ బహుళ సప్తమి
వర్జ్యము: సా॥ 5.53
శ్రేష్ఠ ఉ॥ 8.45
దుర్ముహూర్తము: సా॥ 5.45 నుంచి 7.33 వరకు
1965 మార్చి 25 గురువారం
శ్రీ క్రోధినామ సంవత్సర
ఫాల్గుణ బహుళ అష్టమి
అష్టమి రా॥ 8.23
మూల వ॥ 11.46
వర్జ్యం ఉ॥ 9.55 నుంచి 11 48 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పాక్ సరిహద్దులు

సరిహద్దులలో ఉండి వుండి ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం పాకిస్తాన్‌కు పరిపాటి భారతీయ గ్రామాలపై ఎంత హరాత్తుగా దౌర్జన్య చర్యలను ప్రారంభిస్తుందో అంత హరాత్తుగా వాటిని ఆపివేయడం కూడా దానికి పరిపాటి అయిపోయింది

వారం రోజులుగా కూచ్ బిహార్ జిల్లాలోని సరిహద్దు గ్రామాలపై విస్కారణంగా సాగిస్తున్న కాల్పులను విలిపివేయడానికి ఇప్పుడు పాకిస్తాన్ అంగీకరించిందట ఈ కాల్పులను అసలు ఎందుకు ప్రారంభించిందో తెలియదు ఇప్పుడు వాటిని ఎందుకు ఆపివేయడానికి సమ్మతించిందోకూడా తెలియదు తమ పార్లమెంటుకు ఎన్నికలు జరుగనున్న సమయంలో ఇండియాతో ఘర్షణ పెట్టుకుని తమ ప్రజలను ఉద్రిక్తులను చేయడం, తద్వారా తమ పార్టీకి వోట్లు సంపాదించుకొనడం పాక్ ప్రభుత్వపు ఉద్దేశం కావచ్చు ఇదే ఉద్దేశమైతే అది నెరవేరింది కనుక, ఎన్నికలలో తమ పార్టీ ఘన విజయం సాధించింది కనుక పోరాటాన్ని నిలుపుచేయదలచి వుండవచ్చు లేదా, తన సేనల దుశ్చర్యలను ఇండియా అతి తీవ్రంగా ప్రతిఘటించడం చూసి జంకి వుండవచ్చు ఏదైనా, ఇండియా విధానం శాంతియుతమైనది కనుక, స్వీయ భూభాగ రక్షణకు మాత్రమే పరిమితమైనది కనుక, పాకిస్తాన్ తలచుకున్నపుడల్లా సరిహద్దులలో సంఘర్షణలను రెచ్చగొట్టగలదు, విరమించగలదు. అది దానికొక ఆటగా తయారైంది.

పోరాటం విరమణకే కాక పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ ముఖ్య కార్యదర్శుల సమావేశానికికూడా పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించడం గమనార్హం మొదట ఇట్టి సమావేశాన్ని ఇండియా కోరినప్పుడు పాకిస్తాన్ దానికొక షరతు పెట్టింది దహగ్రామ్‌ను భారతీయ సేనలు ఖాళీచేసి వెళ్ళిపోవాలని అయితే దహగ్రామ్‌లో భారతీయ సేనలే లేనప్పుడు అవి ఖాళీ చేయడమనే ప్రశ్నే లేదుకనుక ఈ షరతును ఇండియా తిరస్కరించింది ఇప్పుడు పాకిస్తాన్ తన అసత్యారోపణను విస్మరించి లొంగి రాక తప్పలేదు.

ఇండియాకు చెందిన గ్రామాలు పాకిస్తాన్‌లో 123, పాకిస్తానీ గ్రామాలు ఇండియాలో 74 వున్నాయి. సరిహద్దు ప్రాంతాలలో ఇవి "లంకల" వలె వుంది దేశ విభజన నాటిమంచి ఉభయ దేశాలమధ్య కలతలకు కారణమవుతున్నాయి. వీటి సమస్యను పరిష్కరించుకొనడం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూనే వుంది. తన భూభాగంలోని "లంకల"కు పాకిస్తానీయులు రాక పోకలను ఇండియా ఉదారంగా అనుమతిస్తుండగా, ఇండియాకు చెందిన "లంకల"కు రాకపోకలకు పాకిస్తాన్ ఏవేవో చిక్కులు కల్పిస్తూ అభ్యంతరపెడుతున్నది. ఈ సమస్యను చర్చించి వీలైతే పరిష్కరించడానికి పశ్చిమ బెంగాల్, తూర్పు పాక్ అధికారుల సమావేశంలో ప్రయత్నం జరగబోతున్నది. ఈ సమావేశానికి ఇప్పటికైనా పాకిస్తాన్ అంగీకరించడం ముదావహం.

ఇండియాపై ఒత్తిడి తీసుకురాదలచినప్పుడు, తన ప్రజల దృష్టిని ఆంతరంగిక పరిస్థితి నుంచి మళ్ళించదలచినప్పుడు సరిహద్దులలో ఉద్రిక్త వాతావరణాన్ని కల్పించడానికి ఈ "లంకల"ను పాకిస్తాన్ వాడుకుంటున్నది. ఇట్టి అవకాశం దానికి లభించకుండా చేయడానికి వాటి సమస్యను శాశ్వతంగా—అవసరమైతే పరటా పద్ధతిలోనైనా సరే—పరిష్కరించుకొనడం అవసరం.

మన నౌకాదళానికి విమానవాహక నౌకలు

ఇప్పుడున్న ఒకదానికి మించి కొనుగోలు చేసే ఉద్దేశంలేదని మంత్రి ప్రకటన

సైనిక, వైమానిక దళావసరాలు ప్రధాన మైనవని భావిస్తున్నట్టు శ్రీ ఎ. ఎం. థామస్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ. మార్చి 23—

భారతీయ నౌకాదళానికి ప్రస్తుతం ఒక విమానవాహక నౌక వున్నదని, అంతకుమించి వాటిని సేకరించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, మన రక్షణ తక్షణావసరాలలో ఇంతకంటె ప్రధానమైనవి వుండడమే అందుకు కారణమని రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ ఎ. ఎం, థామస్ నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

శ్రీ ఆర్. ఎస్. బండేకర్ అడిగినప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు :

"నౌకాదళాభివృద్ధికి ప్రభుత్వం తగు ప్రాధాన్య మిస్తున్న విషయం నిజమే అయితే సైనిక, వైమానిక దళావసరాలు అంతకంటే ప్రధానమైనవని ప్రభుత్వం అభిప్రాయం. యుద్ధ నౌకల సేకరణలో కూడా విమానవాహక నౌకలకు అంత ప్రాధాన్యం లేదు.

"నౌకాదళ ప్రస్తుత పాటవాన్ని పరిరక్షించడం రక్షణ పంచవర్ష ప్రణాళిక (1964-69) లక్ష్యం. దాని ననుసరించే పాత నౌకల స్థానంలో కొత్త వాటిని సమకూర్చుకుంటాము. ఇందు నిమిత్తం రాయబారాలు జరుపుతున్నాము. ఒక శిలాంతర్గామి సమేతంగా కొన్ని యుద్ధ నౌకలను కూడా సేకరిస్తాము.

దామోదరలోయ సంస్థ నిర్వహణ

కొన్ని ఖర్చులు చెల్లించడానికి బీహార్ ప్రభుత్వ నిరాకరణ

పాట్నా. మార్చి 23—పవర్ ప్రాజెక్టులు మినహాగా ఇతర కార్యక్రమాల నిర్వహణకై దామోదరలోయ కార్పొరేషన్ కు కాగల వ్యయాన్ని బీహార్ ప్రభుత్వం ఎంతమాత్రం భరించగల స్థితిలో లేదని కేంద్రానికి తెలియజేసినట్లు నిన్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఇరిగేషన్‌మంత్రి శ్రీ మహేశ్‌ప్రసాద్ సిన్హా ప్రకటించారు.

దామోదరలోయ కార్పొరేషన్ 1964-65 వార్షికపు బడ్జెట్టుపై రెండురోజులచర్చకు సమాధానమిస్తూ డి. వి. సి. ప్రధానకార్యాలయాన్ని కలకత్తానుంచి బీహార్‌కు బదిలీచేసేటట్టు చూడడానికి రాష్ట్రప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తుపరచని శ్రీ సిన్హా తెలియజేశారు.

దామోదరలోయ కార్పొరేషన్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణకయ్యే ఖర్చును భరించే విషయమై పశ్చిమ బెంగాల్, బీహార్ ప్రభుత్వాలమధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించడానికి మధ్యవర్తిగా నియమితులైన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్ ఇరిగేషన్ వ్యయాన్ని భరించడంనుంచి బీహార్‌ను మినహాయించాలని నిర్ణయించారు.

దామోదరలోయ కార్పొరేషన్ జాతీయ పథకాన్ని నిర్వహిస్తున్నదని. అందుచేత ప్రాంతీయ దృక్పథానికి తావివ్వడం కూడదని, అయితే, బీహార్ ప్రభుత్వంకన్నా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గుర్తించి వ్యవహరించడం అవసరమని శ్రీ సిన్హా అన్నారు,

బీహార్‌లో పన్ను చెల్లించే వారిపై డి.వి.సి. కి హక్కు వుంటుందన్న విషయాన్ని శ్రీ సిన్హా ఖండించారు.

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

కమ్యూనిస్టు డిటెన్యూల సమస్య పరిశీలించగలదని శ్రీ ఛటర్జీ వివరణ

న్యూఢిల్లీ. మార్చి 23— అఖిల భారత పౌరహక్కుల మండలివారి ఆధ్వర్యాన త్వరలోనే అఖిలపక్ష సమావేశం జరుగగలదని మండలి చైర్మన్ శ్రీ ఎన్. సి. ఛటర్జీ నిన్న ఇక్కడ చెప్పారు. ఈ సమావేశంవారు భారత రక్షణ నిబంధనల కింద గల కమ్యూనిస్టు డిటెన్యూల సమస్యను పరిశీలిస్తారు.

మండలివారు ఏర్పాటు చేసిన పథకం శ్రీ ఛటర్జీ అధ్యక్షత వహించారు.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పంబూద్రిపాద్, శ్రీ రామమనోహర్ లోహియా, శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ కూడా సమావేశంలో ప్రసంగించారు.

వందలాది ప్రజలను జైళ్ళలో నిర్బంధించి వారికి న్యాయమైన ట్రిబ్యునళ్ళనిదుట విచారణ సదుపాయాలు కలుగచేయకపోవడంవల్ల భారత ప్రతిబింబం క్షీణిస్తున్నదని శ్రీ ఎన్.సి. ఛటర్జీ చెప్పారు.

డిటెన్యూలకు వ్యతిరేకులగా శ్రీ నందా చేసిన ప్రకటనవల్ల ఆయన సంతృప్తిని వెల్లడించలేదు వారిని విచారించి శిక్షించాలి లేదా కేరళ ప్రజల తీర్పును అంగీకరించాలి. ప్రజాస్వామ్యం ప్రమాద పరిస్థితిలో ఉందని శ్రీ ఛటర్జీ వివరించారు.

రాష్ట్రపతి. ప్రధాని. హోంశాఖ మంత్రుల మూడు తాను విభిన్నములైన ప్రతిపాదనలను ఉంచారని శ్రీ పంబూద్రిపాద్ తెలియచేశారు. అందరు డిటెన్యూలను విడుదల చేయాలని ఆయన కోరారు. కనీసం కేరళ ఎన్నికలలో నెగ్గిన వారిని పార్టీకి చెందిన విధానాన్ని రూపొందించే కేంద్ర కమిటీ, రాష్ట్రకమిటీ సభ్యులను విడుదల చేయాలని కోరానని ఆయన చెప్పారు. దీనిని కూడా ప్రభుత్వం విరాకరించినదన్నాడు.

జైళ్ళలోగల డిటెన్యూలతో కేరళ మంత్రివర్గ నిర్మాణ విషయంలో భవిష్యత్కార్యక్రమంపై స్వేచ్ఛగా మాట్లాడడానికి అనువుగా పోలీసు అధికారులు లేకుండా తనను తన పార్టీ వారిని అనుమతించాలని శ్రీ పంబూద్రిపాద్ కోరారు.

అధికారుల సమక్షంలో తను ఒక్కడే

(మిగతా 7 వ కాలంలో)

మారుతున్న గ్రామోద్యోగ వ్యవస్థ

గ్రామోద్యోగ వ్యవస్థ ప్రాచీన కాలంనుంచి వున్నది. కాని మహమ్మదీయ ప్రభుత్వం కాలం నుంచి ఈ వ్యవస్థకు చారిత్రకాధారాలు వున్నాయి. ఈ ప్రాచీన గ్రామోద్యోగ వ్యవస్థను ఆంగ్లేయులు కూడ యథాతథం గ్రహించారు. అయితే, వారికి అనువుగా కొన్ని మార్పులు చేసికొన్నారు.

దేశం పురోగతికి గ్రామంపునాది పునాదిపరగ వుంటేనే ఉన్న సౌభాగ్యంకూడ శాశ్వతంగా నిలబడగలదు. కాని పునాది సరిగా లేకుంటే సౌధం కీటకాలు వారి శిథిలమవుతుంది. కనుక ఏ కార్యక్రమం అయినా జనుల్రదరం కాంక్షించే గ్రామం పురోగతి చెందాలి.

గ్రామ ప్రజలకు ప్రభుత్వానికిసమన్వయం సాధించే వారు గ్రామోద్యోగులు. కనుకనే మహమ్మదీయ. ఆంగ్లేయ ప్రభుత్వం వ్యవస్థ పటిష్ఠంగా వుండేటట్టు చూచి, గ్రామ సౌభాగ్యానికి. తద్వారా దేశ సౌభాగ్యానికి మూలకందమయిన పరిపాలనా వ్యవస్థలో అస్థవ్యస్థత

శ్రీ

సండూరి వేంకట సత్యరామారావు

ఏర్పడకుండ చూచి స్థిరత నేర్పరచడం చేతనే ఆ పదవులలో వున్న వారు పరువు ప్రతిష్ఠలు కలిగి, స్థిరవసతులు కలిగి ప్రభువుల వలే వ్యవహరించేవారు న్యాయాన్యాయ నిర్ణయంలో, ధర్మాధర్మ విచారణలో నిర్భయత్వంతో వ్యవహరించేవారు. దీనికి కారణం వారికి ఉన్న ఆర్థిక స్థోమత, గ్రామీణులలో వారికి గల పలుకుబడి.

అనాటి ప్రభుత్వం వీరిని మిగిలిన ప్రభుత్వోద్యోగులవలె చూడక ఒకవిధమగుప్రత్యేక ప్రతిపత్తిచ్చింది. ఈ వ్యవస్థలో వున్నవారు కూడా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ కోశాగారానికి తమ గ్రామంనుంచి పోవలసిన సొమ్మును జాగ్రత్తగా పంపుతు, తాము చేసే ప్రతి పని గ్రామాభివృద్ధికి, దేశపురోభివృద్ధికి తోడ్పడవలెనే, విస్వార్థ దృష్టితో వుండేవారు. అనాటి ప్రభుత్వం వారికి వేతనాలు ఇవ్వడమేగాక, "యీనాములు" పేర భూపతిపత్రి కూడ ఏర్పరచి వారికి స్థిరత్వం ఏర్పరచింది. గ్రామోద్యోగులు అనాడు ప్రజంగా గ్రామానికి ప్రభువులే. వారి మాటకు ఎదురు లేదు గ్రామంలో ఏపని అయినా వారిచేతులమీదుగనే జరగవలసి వుండేది.

సమాజంలో మార్పు వచ్చింది. సమాజంలో ఏ చిన్నమార్పు అయిన పరిసర వాతావరణంపై తన ప్రభావం చూపక మానదు. ఆ మార్పు గ్రామోద్యోగ వ్యవస్థపైనకూడ ప్రసరించింది. ఫలితంగా వారి శక్తి క్షీణించింది. వారు ప్రభుత్వపు తాబేదార్లుగా వున్నారేకాని గ్రామపెద్దలుగా మనలేకపోయారు.

ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తిప్రతిభకు ప్రాధాన్యం. ఏ వ్యక్తి అయిన తన ప్రతిభ ననుసరించి ఉన్నత పదవుల నందగలడు. కాని గ్రామోద్యోగ వ్యవస్థలోని మూల సూత్రం వంశపారంపర్యపు హక్కు. అంటే తండ్రి తరువాత కుమారుడు నిర్దిష్టపరిధులలో ఉత్తీర్ణుడయితే ఆ పదవిని గ్రహించగలడు. వారసు లెవరు లేనినాడే అన్యులెవరయిన ఈ పదవులందు నియమించబడేవారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాలవారికి సమాన ప్రతిపత్తి వుంటుంది. ఏ పదవికి అయినవిద్యార్థి యోగ్యతలు కలిగిన ఏ వ్యక్తి నయిన నియమించ వచ్చునన్నదే మన రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమికహక్కు. అనూచానంగ వచ్చే ఈ వంశపారంపర్యపు హక్కు అట్టి ప్రాథమిక హక్కునకు పూర్తిగ వ్యతిరేకం. ఈ వంశపారంపర్యపు హక్కు తొలగించబడింది. ఆ పదవి ఒకే కుటుంబంలో వుంటుందనే ఆశ తొలిగిపోయింది. ఈ విధంగా గ్రామోద్యోగుల హృదయమందు ప్రప్రథమంగా అస్థవ్యస్థత ఏర్పడింది. దీనికితోడు వేతనాల విషయం. గ్రాంటు తోక జెత్తెడే. అన్నట్టు వున్నది వీరి పరిస్థితి. ఎప్పుడు ఆర్థికంగా ఆలోచించని వీరు నేడు వేతనాలు పెంచవలసినదిగా కోరుతున్నారు.

పూర్వం ఈ పదవులందుండేటివారు స్థిర వసతులు కలిగి, ఈనాములు, పైన వేతనం కూడ పొందుతుండేవారు. కనుక వారు దానప్రభువులుగ, అమాత్యశేఖరులుగా పేరు పొందారు. కాని నేడు ఆ పంపదంస్థీ పోయినవి, ఉదరపోషణకే ఆలోచించవలసిన అవసరం ఏర్పడింది. దీనికితోడు జమాబంది, సంవత్సరపు ఆర్థికలెక్కల తనిఖీ కాలములందు జరిగే ఖర్చునివయం చెప్పవక్కర లేదు. ఈ వ్యయం భరించలేనివాడు ఆ పదవినుంచి విరమించవలసిందే. ఇట్టి విషమ పరిస్థితులలో అతను తన వేతనం పెరగవలెనని కోరడం సహజమే.

గ్రామోద్యోగులను కుటుంబంతో పోల్చడం ఆచారం. మున్సిఫ్, కరణాలను భార్యాభర్తలతో పోల్చడంకూడ కలదు, వారి అన్యోన్యతఅట్టిది. వారు కాపరికుండలవంటివారు.వారిలో ఏఒక్కరు లోపించిన ఆ గ్రామ వ్యవహారాలు సవ్యంగా సాగక కుంటుపడతాయి. పదుకడిబలోకూడ ఇరువురు సమాన ప్రతిపత్తినే అనుభవిస్తారు. ఇద్దరు అన్యోన్యంగా వుంటే గ్రామ వ్యవహారాలు కూడ ప్రశాంతంగ, సవ్యంగా సాగుతాయి.

పంచాయతీ రాజ్యం

నూతనంగా ఏర్పడిన పంచాయతీ రాజ్యం వలన గ్రామం వ్యవహారాలు చాల భాగం పంచాయతీ అధ్యక్షుడే పరిష్కరిస్తాడు. ఈ పంచాయతీ అధ్యక్షుడు గ్రామస్థులచే ఎన్నుకొనబడి పరిసర వాతావరణం పూర్తిగ అర్థం చేసికొని ప్రజాబలంతో పరిపాలనకు పూనుకొనిన శక్తిశాలి. గ్రామోద్యోగి సమర్థుడయిన అసమర్థుడయిన పంచపారంపర్యపు హక్కుచే అధికారిని పొందగలడు. గ్రామంలో అధ్యక్షుని నలుకుబడి పెరగడం గ్రామోద్యోగుల ప్రభావం ప్రజలపై పడకపోవడం సంభవిస్తున్నది.

సంఘంపై ఆర్థికంగా బలవంతుడైన వారి ప్రభావం పడకతప్పదు. ధనహీనుడగువాడు ఉదర పోషణకు శ్రమపడాలి. గ్రామమున్సిఫ్ కరణాలకు అంతరంగిక ద్వేషాలువుంది. ఒకరిపై ఒకరు కక్షసాధించుకొనే ప్రయత్నంలోవుంటే ఇది ప్రజలలో వీరిపై దురభిప్రాయం కలిగించడానికి తోడ్పడుతుంది ఏమయిన ఈ వ్యవస్థపై ప్రజల సదభిప్రాయం సడలినదనే చెప్పవచ్చు.

గ్రామమున్సిఫ్, కరణాలు ఒకటవ నంబర్ సాగుబడి లెక్కనుంచి 24 వ నంబర్ లెక్క వరకుగల లెక్కల నన్నిటిని నిర్వహించాలి. వీటికితోడు భూమి ఆదనపుపన్నుకు సంబంధించిన పనులు, ఇవికాక గణాంక వివరాల నివ్వడం మొదలగు పనులన్నీ నిర్వహించాలి. దీనికితోడు ఏ అధికారి గ్రామంలోనికి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళతాడో అనే సంగతిమాత్రం వీరికి తెలియదు కాని వారు వచ్చేవరికి వీరు గ్రామ చావడివద్ద లేక పొయిన ఏ ఇతర పనిమీద అయినా పొరుగూరికి పోయిన అధికారి కోపానికి గురవడం సహజం. ఇంతేకాదు పనిపై తాలూకా కచేరికి పోయినపుడు వీరి అలసాపాలసా చూచే వారే ఉండరు.

సమస్యల పరిష్కారం

ఈ వ్యవస్థలో గల లోపాలు చక్కజేసి ఆ ఉద్యోగాలలో వున్న వారికి కొన్ని వసతులను ఏర్పరచి ప్రశాంత, స్థిర చిత్తంతో దేశహితంను కోరుతు తమ కర్తవ్య నిర్వహణకు ఉద్యమించేటట్టు చేయడం ప్రథమ మార్గం. వీరివేతనాల విషయంలో తగుశ్రద్ధ వహించడం అవసరం, అలా చేస్తే ఈవ్యవస్థలో ఒక్కతరంలోనే నూతనశకం ప్రారంభం కాగలదు.

ఈ వ్యవస్థను రద్దుపరచి, నూతన వ్యవస్థను పృతిష్ఠించడం ద్వితీయమార్గం, ఆ వ్యవస్థలో వున్నవసూలు. శాంతి భద్రతలు, ఆరోగ్యవిషయాలు, పంచాయతీ అధ్యక్షునకు అప్పగించవచ్చు తద్వారా పరిపాలన సమన్వయం సాధించవచ్చు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య నేతువువలె వున్న గ్రామపంచాయతీ అధ్యక్షుడు అతిసమర్థవంతంగ కూడ ఈ కార్యాలను నిర్వహించవచ్చు. భూమి కొలత, సర్వేలో విలేజి లెవెల్ వర్కర్, లేక పంచాయతీ ఎగిజిక్యుటివ్ ఆఫీసర్‌కు తగు శిక్షణఇచ్చి ఈ కార్యాలు అతనికి అప్పగించవచ్చు. కాని వీరిని స్థిరంగా ఒకచోట మాత్రం ఉంచకూడదు.

గ్రామనౌకర్లు గ్రామానికి సంబంధించిన పనులలో (భూముల కొలతలు, పన్నులు వసూలు మొదలగునవి) కడునేర్పరులు. వీరు ఉమ్మడికుటుంబపు పద్ధతిని పోషించి, కరణాలతో సమానమగుశక్తి సామర్థ్యాలు కలవారు. వీది మారినమారకపోయిన ఈఉద్యోగాలు మాత్రం మాత్రంవీరివిషయంలోమార్పుకూడ అవసరం. ఈవిధంగా ప్రజాస్వామ్యాయ పద్ధతిని ఏర్పరచవచ్చు.

గ్రామోద్యోగులుగ వున్న వారి సంతానానికి ఉచిత వున్నత విద్యాసౌకర్యం ఏర్పరచాలి. ఉద్యోగాలు ఇవ్వడంలో కూడ వీరికి ప్రత్యేక పనుపాయాలు కల్పించాలి. గ్రామోద్యోగ పదవులనుంచి తీసివేయబడినవారికి జీవన భృతిని ఏర్పాటు చేయాలి. అవసరమనిభావిస్తే వీరిని నూతన వ్యవస్థలో మరల సలహాదారులుగ నియమించవచ్చు. ఈ విధంగ ఈ సమస్యను పరిష్కరించవచ్చు.

సత్వరమే వీరి సమస్యలను పరిష్కరించి, అస్థవ్యస్థతను తొలగించడం మంచిది. ఈ అస్థవ్యస్థతను ఇలా కొనసాగనిస్తే చిక్కులు ఏర్పడవచ్చు. అవి గ్రామీణ ప్రశాంతతకు విఘ్నకారులు. అట్టివి కలుగక వుండ చూడడం శ్రేయస్కరం.

కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు : చేనేత పరిశ్రమపై పన్నులు

కేంద్ర ఆర్థిక మంత్రి 1965-66 బడ్జెట్టును పార్లమెంటులో ప్రవేశపెడుతూ, ఎక్సయిజ్ సుంకాలను సర్దుబాటుచేయడం వలన ప్రభుత్వం 13 కోట్ల రూపాయల ఆదాయం పోగొడుతున్నదని, అందువలన ప్రజాసామాన్యానికి ప్రయోజనం సమకూరగలదని చెప్పాడు.

బడ్జెట్టులో ప్రతిపాదించిన పన్నుల రాయితీల వలన పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు బాగా లాభించగలరన్నది స్పష్టపడుతున్నది. కాని ప్రజాసామాన్యానికి సమకూరిన ప్రయోజనం కనిపించడం లేదు, ప్రధాన జీవితావసర వస్తువుల ధరలలో తగ్గుదల లేకపోగా, పెరగడం మాత్రం జరుగుతున్నది. పారిశ్రామిక వస్తువుల ధరలు అనుదినం పెరుగుతూనే వున్నాయి. ఇక చిన్న పరిశ్రమలకు కావలసిన సరుకులు, ముడివస్తువుల ధరలు కూడా పెరుగుతూనే వున్నాయి,

ఎక్సయిజ్ సుంకాలను సర్దుబాటు చేయడం వలన బట్టల మిల్లులకు పరావరి చాలధరకు ప్రయోజనం జరిగిందని ఒప్పుకోక తప్పదు. ముతక, మధ్యరకం బట్టలపై నూటికి 50 వంతుల ప్రకారం ఎక్సయిజ్ సుంకం తగ్గించబడింది. మిల్లుబట్టల పోటీతో పతమవుతున్న చేనేతపరిశ్రమ వినియోగిస్తున్న నూళ్ళ మీద లేదా రంగుల రసాయనాలమీద విధిస్తున్న ఎక్సయిజ్ సుంకాలను తగ్గించి, సహాయపడడానికి మాడుగా ప్రత్తి, అర్థ సిల్క్‌పై నూటికి 22 రూపాయల దిగుమతి సుంకాన్ని విధిస్తూ వుండేవారు. టారిఫ్ ధరలు 60 లు, దిగుమతి సుంకం నూటికి 22 రూపాయలు. ఈ రెంటిపై నూటికి 15 రూపాయల సుంకాన్ని విధించేవారు, ఇప్పటి ప్రతిపాదనల ప్రకారం దిగుమతి సుంకం నూటికి 32 రూపాయల చరకు పెంచబడింది. దానిపై సిల్కు, రంగులు, రసాయనాలపై ఏప్రతిపాదనయిన దిగుమతి లేదా ఎక్సయిజ్ సుంకాలను విధించాడు. ఇంతకంటే చేనేత పరిశ్రమకు జరుగగల అన్యాయం వుండబోదు,

మనం దిగుమతి చేసికొంటున్న రంగులు, రసాయనాల ధరలను, సుంకాలు విధింపు కొరకు కిలోగ్రాము రు. 60 లుగా ధరకట్టి, 15% ఎక్సయిజ్ సుంకం విధించబడుతుంది. అనగా పూర్వం ఒక కిలోగ్రాము రంగులు, రసాయనాలపై వదే సుంకాలు రు 24.18 లు కాగా, ఇప్పుడు పరుతున్న సుంకాలు రు 31.08 లు, పెరుగుదల రు 6.90 లు.

రంగులు రసాయనాలలో ముఖ్యమైన హైడ్రోజన్‌పైట్ అన్ సోడాపై కిలోగ్రాముకు పూర్వం 66 పైసలు సుంకం వుండేది. ఇప్పుడది రెండు రూపాయలకు పెంచబడింది. దాని అసలు ధర కిలోగ్రాము రు 2 లు అనగా నూటికి నూరు రూపాయల సుంకం విధించబడింది.

అర్థ సిల్కు దిగుమతిపై కిలోగ్రాముకు రు 5.33 ల సుంకం వుండగా దానిని రు 7.50 లకు పెంచారు. కిలోగ్రాము అర్థ సిల్కు ధర రు 10 లు సుంకాలు కలుపుకొని రు 17.50 లు.

ప్రత్తి దిగుమతులపై కిలోగ్రాముకు 50 పైసల దిగుమతి సుంకం విధించడానికి చేసిన ప్రతిపాదన ఫలితంగా దిగుమతియైన ప్రత్తితో తయారయ్యే నూళ్ళ ధరలు కిలోగ్రాముకు రు 0.60 లకు పైగా పెరుగుతాయి. నూరు కిలోగ్రాముల ప్రత్తితో 85 కిలోగ్రాముల నూలు తయారుకావడం కష్టం.

ఈ వివిధ సుంకాల పెరుగుదలను గమనిస్తే, చేనేత పరిశ్రమపై పడిన భారంతో చేనేత పారిశ్రామికుడు క్రుంగిపోవడం తప్పమరేమికాదు.

చిన్న పరిశ్రమలను, ముఖ్యంగా దేశం మొత్తంలో హెచ్చు ప్రజలకు పనిచూపుతున్న చేనేత పరిశ్రమను ప్రోత్సహించకతప్పదని ప్రకటిస్తూ, అందుకు అనుకూలమైన విధానాన్ని గాక, అందుకు భిన్నమైన విధానాన్ని ఇండియా ప్రభుత్వం ఎందుకు అవలంబిస్తున్నదో బోధపడకుండగా వుంది.

"విజయవాడ-గుంటూరు కార్పొరేషన్"

పరిగణనకు యత్నిస్తామని శ్రీ చేబ్రోలు హనుమయ్య అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, మార్చి 23—ఉస్మానియా యూనివర్శిటి సత్యణుగా నియమించబడిన శ్రీఎస్. ఎం. ఎ. ఖుద్దుస్, శ్రీ దావలి సూర్యనారాయణ,విజయవాడలో నూతనంగా నిర్మించబోయేకళాశాలకు లక్షపాతిక వేలరూపాయల విరాళమిచ్చిన శ్రీకాకరపర్తిభావనారాయణశెట్టి గార్లకు గుంటూరు "ఆంధ్రరత్న బిల్డింగ్స్"లో నిన్న సన్మానం జరిగింది. సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

గుంటూరరోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ అక్కిన వ్రగడ వాసుదేవరావు సన్మానితులకు సభికులకు పరిచయం చేశారు.

డాక్టర్ వి. అనంతం మాటాడుతూ శ్రీ దావనారాయణ, సూర్యనారాయణ, ఖుద్దుస్‌గార్లు విద్యా రంగంలో చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఇంక అనేక విద్యా సంస్థలకు గుంటూరు, విజయవాడ పట్టణాలలో ఎంతో అవసరం వున్నదన్నారు. శ్రీయుతులు కె. జగన్నాథరావు. ఎస్. కాశీదాసు సన్మాన పత్రాలు చదివి సమర్పించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి విజయవాడ, గుంటూరు పట్టణాలు జంటనగరాలు కావాలని, అందుకు రెండు పట్టణాల ప్రజలు, నాయకులు కృషి చెయ్యాలని అన్నారు,

శ్రీ బండా కనకలింగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రంగాలలోను మహానాయకులు గుంటూరులో జన్మించారని, హరిప్రసాదరావు స్మారక చిహ్నాన్ని పురపాలక సంఘంవారు నిర్మించాలని సూచించారు.

శ్రీ భావనారాయణ, శ్రీ దావలి సూర్యనారాయణ, శ్రీఖుద్దుస్ తమకుజరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ విజయవాడ, గుంటూరు జంటనగరాలు అభివృద్ధి కావడానికి రెండు మునిసిపాలిటీలు ఒక కార్పొరేషన్‌గా పరిగణించబడడానికి ప్రయత్నిస్తానని వాగ్దానం చేశారు.

శ్రీ కె. ఎస్. రామర్ వందన సమర్పణతో సభ ముగిసింది.

(4 వ కాలం తరువాయి)

డిటెన్యూలను కలుసుకోవడానికి శ్రీ నందా అనుమతించారన్నారు. శ్రీ నందాకు వివరించిన విషయాలన్నిటినీ శ్రీ పంబూద్రిపాద్ తెలియ చేశారు. పరిస్థితిని గుర్తించడానికి ప్రజలకు కాలం పడుతుందన్నారు.

ప్రజాస్వామ్యానికి గల ప్రమాదాన్ని తప్పించడానికి సామూహికంగా ప్రయత్నం చేయాలని శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ చెప్పారు.

భారత రక్షణ నిబంధనల కింద అరెస్టు చేసిన వారందరిని విడుదల చేయాలని శ్రీ రామ మనోహర్ లోహియా చెప్పారు.

జనవాక్యం

రాజోలు తాలూకా రాజకీయ బాధితులు

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా స్వాతంత్ర్య సమరయోధుల అసోసియేషన్ ఏర్పడి ఈ తాలూకా రాజకీయ బాధితుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నది. ఈ తాలూకా రాజకీయ బాధితులు, ఇతర తాలూకా వాసులైవుండి ఈ తాలూకాలో భూములు పట్టాలు పొందినవారు పరిష్కారం కాకుండా నిలచిపోయిన వారిసమస్యలు సమగ్రంగా ఈ క్రిందివారికి తెలియజేసిన వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయడానికి వీలుంటుంది. రాజకీయ బాధితులై వుండి ఏ కారణం చేతనైనా వారిపేరు జాబితాలో చేరకపోయినవారు. జైల్‌లో వుండి భూములు పొందినవారు, వారిచరిత్ర వారి ప్రస్తుత అడ్రసులతో వ్రాయగలరు. రాజకీయ బాధితులు భూములు పొందకగాని, పొందిగాని విడవ చవిపోయినవారి సందర్భంలో వారి వారసులుకూడ వివరాలు వ్రాయకోరుచున్నాము.

శ్రీ యర్రాప్రగడ సత్యనారాయణ,
కార్యదర్శి. స్వాతంత్ర్య సమరయోధుల అసోసియేషన్. రాజోలు.

* * *

ఘంటసాల - ఏలూరు బస్సులు

ప్రస్తుతం ఘంటసాల నుంచి విజయవాడకు మూడు బస్సులు, బందరు రెండు బస్సులు నడుస్తున్నవి. ఇవి ప్రయాణీకులకు సరిపోవడం లేదు. ఘంటసాలనుంచి మొదటి బస్సు 7.25 నిమిషాలకు బయలుదేరుతుంది. ఈ బస్సులో ఏ రోజూనా ఘంటసాలలోనే భాగీ వుండదు. రెండవ బస్సు 10.25 గం

భాషా వివాదంపై వివిధ పక్షాలవారితో ప్రధాని సమాలోచనలు

న్యూఢిల్లీ మార్చి 23—

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షతన నిన్న జరిగిన పార్లమెంటు సభ్యుల అఖిలపక్ష సమావేశంలో అధికారభాషా సమస్య విషయంపై సమగ్రంగా పరిశీలించారు

రెండువిన్న గంటలపాటు ఈ చర్చలు స్పష్టంగాను, స్నేహపూర్వకంగాను కొనసాగాయి పార్టీల ప్రతినిధులు ప్రస్తుతమైన తమ దృక్పథాలను వెల్లడించారు.

ప్రస్తుతానికి పార్టీనాయకులతో తన చర్చలు ముగిసినట్లేనని శ్రీ శాస్త్రి సమావేశానంతరం పత్రికా విలేకరులకు చెప్పారు "నేను అవసరం అని భావించినపుడు మళ్ళీ కలుస్తాం" అనికూడా ఆయన చెప్పారు ఏలుగురు మంది క్యాబినెట్ మంత్రులు సమావేశానికి హాజరయినారు వీరిలో శ్రీయుతులు జి ఎల్ నందా, వాగ్లా శ్రీమతి ఇందిరాగాంధీ వి సుబ్రహ్మణ్యం, టి టి కృష్ణమాచారి ఎన్ కె పాటిల్, ఎన్. సంజీవరెడ్డి అశోక్ సేన్, డి సంజీవయ్య ప్రభృతులు ఉన్నారు

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్ జి రంగా, శ్రీ భూపేశ్‌గుప్తా (కమ్యూనిస్టు) శ్రీ బి.వి మోహ్ (రిపబ్లికన్) శ్రీ నెజియానా (డి ఎం కె). శ్రీ ఎ జి వాజ్‌పాయ్ (జనసంఘ్). శ్రీ ఫ్రాంక్ అంథోనీ (ఇండియన్ పెండింట్) శ్రీ మహిరాంబాగ్రి (ఎస్ ఎస్ పి) శ్రీ త్రిదిబ్‌కుమార్‌చౌధురి (ఆర్ ఎస్. పి) మొదలయిన నాయకులుకూడా పాల్గొన్నారు

అనేకమంది నిన్న అభిప్రాయాలను ప్రకటించిన ఈ భాషా సమస్యను దేశ సమైక్యత దృష్ట్యా విస్తృతదృక్పథంతో పరిశీలించాలని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి చెప్పారు. ఈ సమస్యా పరిష్కారానికి చేసిన వివిధ సూచనలను శ్రీ శాస్త్రి ప్రస్తావించారు

రాజ్యాంగానికి సవరణ, అధికార భాషచట్టానికి సవరణ కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలను ముఖ్యమయిన 14 ప్రాంతీయ భాషలలో నిర్వహణ ఈ సూచనలలో ఉన్నాయి కేంద్ర పర్యీసు విషయంలో ఉన్న రాష్ట్రాలకు న్యాయమైన వాటాను ఇచ్చే హామీకూడా ఈ సూచనలలో ఉన్నవంగతిని ఆయన ప్రస్తావించారు

రాజ్యాంగానికి సవరణ చేయాలనే సూచన "పైరాశ్యంతో కూడిన వలహా" గా తనకు గోచరిస్తున్నదని శ్రీ. శాస్త్రి చెప్పారు

దేశంలో "లింక్" భాషగా ఒక భారతీయ భాష మాత్రమే వ్యవహారంగా రాగలదని ప్రధాని వక్కాణించారు.

అస్పష్టార్థం నాయకుల సూచనలను విడమరచి చెప్పడానికి దానిమంచి లాభం పొందడానికి ప్రధాని ఈ సమావేశం ఏర్పాటుచేశారు. భాషా సమస్య జాతీయసమస్య అని జాతి ఏకాభిప్రాయాన్ని సాధించడానికిగా ప్రయత్నాలు ఉండాలని ఆయన తెలియచేశారు.

ప్రసంగించిన వారిలో శ్రీయుతులు రంగా భూపేష్ గుప్తా నెజియానా వాజ్‌పాయ్ మజీ గాంబ్రాగ్రి ప్రకాశ్‌వీర్ శాస్త్రి త్రిదిబ్ కుమార్ చౌధురి, ఆర్ మోహ్, పాంక్ అంథోనీ ఉన్నారు.

దేశ సమైక్యతను దెబ్బతలవలిన అవసరాన్ని వీరంతా అంగీకరించారు ఈ సమస్య విషయంలో ఒక నిర్ణయం కావలసిన అవసరాన్ని వీరు వివరించారు అవసరమయిన తొందరపాటు తగదని హెచ్చరించారు

విస్తృత పాతివికపై సంప్రతింపులు జరగాలని శ్రీ రంగా చెప్పినట్లుగా తెలుస్తున్నది విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల విద్యార్థి నాయకుల శ్రీ సి రాజగోపాలాచారి శ్రీ కె ఎం. మున్షి వంటి పెద్దల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని ఆయనచెప్పారు

పార్టీ రాజకీయాలకు అతీతంగా ఈ సమస్యను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అందువల్లనే తమ పార్టీ (స్వతంత్ర) తమ సభ్యులకు భావప్రకటనా స్వాతంత్ర్యం అనుమతించివదన్నారు.

తమ పార్టీ నాయకుడు శ్రీ అన్నాదొరై ఇటీవల రాజ్య సభలో వ్యక్తపరిచిన అభిప్రాయాలను శ్రీ నెజియానా పునరుద్ఘాటించారు

భాషా సమస్యను పునరాలోచించాలి అని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పిన అభిప్రాయాలకు ఆయన హర్షం వెలిబుచ్చారు. భాష విషయంలో ప్రస్తుతం రాజ్యాంగం స్థితి అసంతృప్తికరంగా ఉన్నదనేది స్పష్టమని ఆయన అన్నారు.

హిందీయేతర భాషలు మాట్లాడే ప్రాంతాల వారికి నెహ్రూ ఇచ్చిన హామీలకు మొత్తం సమస్య కేంద్రీకృతమయినట్లుగా గోచరిస్తున్నది ఈ హామీల విషయంలో ప్రభుత్వం బిజాయితీగా ఉండదలచుకుంటే వాటిని రాజ్యాంగ హామీలు ఇవ్వడానికి అభిమానపడరాదన్నారు

ఈ సమస్యపై సమ్మతం విషయంలో కొంత గందరగోళ పరిస్థితి ఉందని ప్రభుత్వం సాధ్యమయినంత త్వరలో ఈ వాతావరణాన్ని తొలగించాలని, హిందీయేతర ప్రాంతాలవారికి తిరిగి హామీల విశ్వాసం శ్రీ నెజియానా తెలియజేశారు

మొత్తం సమస్యను సమీక్షించేదాకా ఉన్న పరిస్థితి పరిరక్షించాలని, హిందీ ఉపయోగం విషయంలో కొత్త సమస్యలర్లన జారీచేయరాదని ఆయన అన్నారు

ఈ సమస్యవల్ల సరిగా వ్యవహరించకపోతే దేశ విచ్ఛిత్తికి దారితీయగలదని శ్రీ ఫ్రాంక్ అంథోనీ అన్నారు.

దేశంలోని విదేశీ సంస్థలు

ఉద్యోగాలలో భారతీయుల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 23 — దేశంలోని విదేశీవ్యాపార సంస్థలలో ఉన్నత పదవులలోగల భారతీయుల సంఖ్య 1963 వ సంవత్సరంలో సమగ్రాభివృద్ధి చెందిందని పరిశ్రమల, సప్లయిల మంత్రిత్వ శాఖవారు మొన్న వెలువరించిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

విదేశాలవారి ఆధిపత్యంలోను, యాజమాన్యంలోను కల వాణిజ్య పరిశ్రమల సంస్థలు ప్రభుత్వానికి అందజేసిన సమాచారం వల్ల ఇది తెలుస్తున్నది.

1964 జనవరి మొదటి తేదీనాటికి పై సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్న భారతీయుల, ఇతర దేశస్థుల వివరాలను అందజేయవలసిందిగా వారికి పబ్లిక్ నోటీసుల ద్వారా కోరారు

ఈ సంస్థలలో నెలకు వెయ్యిరూపాయల జీతం అంతకుపైబడిన ఉన్నతోద్యోగుల సంఖ్య ఒక వెయ్యికి దగ్గరగా పెరిగింది. అదే కాలంలో విదేశీయుల సంఖ్య తగ్గింది.

1963 డిసెంబర్ 31తో అంతమైన సంవత్సరంలో ఈ సంస్థలలో ఉన్నతోద్యోగులలో భారతీయులవాటా 77.7 శాతంనుంచి 81.5 శాతంవరకు పెరిగింది.

1964 జనవరి మొదటి తేదీనాటికి నెలకు వెయ్యి రూపాయలు నుంచి రెండు వేల రూపాయల జీతం వరకుగల మొత్తం ఉద్యోగులలో భారత జాతీయులు 95.8 శాతంవరకు ఉన్నారు. భారతీయుల సంఖ్యలో పెరుగుదల, విదేశీయుల సంఖ్యలో తగ్గుదల గోచరిస్తుంది

నెలకు రెండు వేలమంచి మూడు వేల రూపాయల జీతం తీసుకునే భారతీయుల సంఖ్యలో కూడా పెరుగుదల ఉంది. భారతీయులు కాని వారి సంఖ్య తగ్గింది.

అయిదువేల రూపాయల జీతం గల ఉన్నతోద్యోగులలో భారతీయులతోపాటు, విదేశీయుల సంఖ్య కూడా పెరిగింది. విదేశీయుల సంఖ్య 724నుంచి 816కు పెరిగింది. భారతీయుల సంఖ్య 133నుంచి 165కు పెరిగింది

సమాచార,ప్రసారశాఖ విషయాల పరిశీలన సంఘం నివేదిక

శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 23 — సమాచార ప్రసారశాఖ విషయాల పరిశీలనకు ఏర్పాటు చేసిన కమిటీనుంచి అతిత్వరలో తాత్కాలిక నివేదిక అందగలదని భావిస్తున్నట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న లోక్‌సభలో చెప్పారు

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రభృతులు ప్రశ్నకు శ్రీమతి ఇందిరా గాంధి సమాధానమిస్తూ మొదట ఈ కమిటీ ఆకాశవాణి వ్యవహారాలను గురించి పరిశీలన జరుపుతున్నదన్నారు

ఈ కమిటీ తన పూర్తి నివేదికను ఆరు మాసాలలోగా అందజేయగలదని మొట్టమొదటి భావించాము, కాని పని చాలా ఎక్కువగా వున్నందున ఆ వ్యవధిలోపల నివేదికను సమర్పించడం సాధ్యంకాదని ఆమె అన్నారు

పాలకొల్లులో సూర్య టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవం

పాలకొల్లు, మార్చి 23 — స్థానిక సూర్య టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవం ఏప్రిల్ 18 వ తేదీన జరుపాలని నిర్ణయించారు. ఈ సందర్భంలో ఒక సావనీర్‌ను ప్రచురిస్తారు ఈ విషయమై పూర్వ విద్యార్థులు సహకరించాలని, సావనీర్‌లో ప్రచురించడానికి తమ పూర్తి చిరునామాలతో వ్యాసాలను పంపాలని సంస్థ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కృశ్చెవ్ అడుగుజాడలలో సోవియెట్ నాయకత్వం

తలలు మారినా, తలపులు మారలేదని పీపుల్స్‌డైలీ, రెడ్ స్టార్ పత్రికల విమర్శ

సినో-సోవియెట్ వివాదం నూతన దశలో ప్రవేశించినదని ప్రకటన

పెకింగ్, మార్చి 23—

మాస్కోలో ఇటీవల జరిగిన కమ్యూనిస్టు మహాసభను చైనా ఇండియా, రష్యా-చైనా సిద్ధాంత విభేదాలు నూతనదశలో ప్రవేశించినట్టు పేర్కొన్నది

పెకింగ్‌లోని ప్రధాన పత్రికలైన "పీపుల్స్‌డైలీ" "రెడ్‌ఫ్లాగ్"లలో సోవియెట్ నాయకత్వాన్ని విమర్శిస్తూ విస్తృతమైన వ్యాసాలు ప్రకటింపబడినవి.

కృశ్చెవ్ పదవిపోయిన ఉచ్చులో తలదూర్చవద్దని సోవియెట్ నాయకులను చైనా హెచ్చరించింది కొత్తనిధానాలను అనుసరించవలసిందిగా కోరింది.

సోవియెట్ పార్టీ చేసిన తప్పులను బహిరంగంగా అంగీకరించి కమ్యూనిస్టు సమైక్యానికి అవసరమైన చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేసింది,

ఈ వ్యాసంలో ఇంకా ఇలా విమర్శించారు.

"సోవియెట్ నాయకులు కృశ్చెవ్ చేస్తున్న పనులనే తిరిగి చేస్తున్నారు, నాడుగు రకాలుగా కలపిపోయారు, మరినాలుగు విధాలుగా విడిపోయారు.

"అని యెరుంటే సోవియెట్‌లకి వ్యతిరేకంగా సామ్రాజ్య వాదంతో కలసిపోవడం చైనా, తదితర విప్లవదేశాలకు వ్యతిరేకంగా అమెరికాతో పొత్తు జాతీయ విముక్తి ఉద్యమాలకు, ప్రజాస్వామ్య పోరాటాలకు వ్యతిరేకంగా ప్రపంచమంతటా గల అభివృద్ధి నిరోధకులతో చేతులు కలపడం, అన్ని సోదర మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలకు సామ్రాజ్య వాదాన్ని ప్రతిఘటిస్తున్న అన్ని విప్లవ పార్టీలకు ద్రోహం చేసిన వారితోను బేరమాడాలోమ చేతులు కలపడం.

ఇటీవల మాస్కోలో జరిగిన 19 దేశాల కమ్యూనిస్టు పార్టీల సమావేశానికి చైనా పార్టీ దాని అయిదు మిత్ర దేశాలకు చెందినపార్టీలు, తటస్థంగా వున్న యుగోస్లేవియా పార్టీ హాజరు కాలేదు.

మాస్కోలో జరిగిన సమావేశం చాలా స్వల్పమైనదని, ఎట్టి ప్రాధాన్యత లేనిదని చైనా పేర్కొన్నది.

ఈ సమావేశం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత నగ్నంగా చీలదీయడానికి తోడ్పడగలదని, ఇది చాలా తీవ్రమైన చర్య అని పై వ్యాసంలో పేర్కొనబడినట్టు సినచైనా వార్తాసంస్థ ఉదహరించింది.

కృశ్చెవ్‌ను పదవినుంచి తొలగించి, కొత్త నాయకత్వం "సైన్ బోర్డును" మాత్రం మార్చి, కృశ్చెవ్ ఇజాన్ని అభివృద్ధి చేయడానికి, రివిజనిజం సాధారణ సంఘటన, అగ్రరాజ్యమన్న దురహంకార విధానాలను, ఏర్పాటు చేయడంలను. కొనసాగించడానికి మరింత మోసపూరితమైన పద్ధతులను చేపట్టింది

రష్యా నాయకత్వం చేసిన అయిదు లోపాలను చైనా క్రింది విధంగా పేర్కొన్నది.

1 కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీలదీయడానికి ఉపకరించే విధంగా మాస్కో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యం చేయడం తప్పు. న్యాయ సమ్మతం కాదు 2. కృశ్చెవ్ రివిజనిజం, అగ్రరాజ్యమన్న దురహంకారం, చీలిక విధానం తప్పు. 3 కృశ్చెవ్ అధ్వర్యంలో 20 వ 22 వ పార్టీ మహాసభలలో రూపొందించిన రివిజనిస్టు వంతా, కార్యక్రమం తప్పు 4 చైనా అల్బేనియా, జపాన్ కమ్యూనిస్టు పార్టీలపట్ల ఇతరమార్క్సిస్టు లెనినిస్టు పార్టీల పట్ల సోవియెట్ పార్టీ నాయకుల మాటలు చేతల తీరు పూర్తిగా తప్పు. 5 కృశ్చెవ్ రివిజనిజాన్ని విడనాడుతున్నామని మార్క్సిస్టు లెనినిజాన్ని విప్లవాత్మక సూత్రాలను తిరిగి చేపట్టగలమని సోవియెట్ నాయకత్వం బహిరంగంగా శపథం చేయాలి,"



నిర్మల్ శైలిలో చిత్రించిన ప్రధాని రూపచిత్ర ఫలకం: మొన్న శ్రీ లాల్‌బహదూర్‌కు హైదరాబాదులో దీన్ని బహూకరించారు

'వియత్నామ్‌లో యుద్ధం చరమదశకు చేరుకున్నట్టే'

సైగాన్‌లో జనరల్ టైలర్ ప్రకటన

వియత్‌కాంగ్ గెరిల్లాలను అణచివేయడం, హానోయ్ ఆటకట్టించడం తమ లక్ష్యమని వివరణ

సైగాన్, మార్చి 23—

వియత్‌కాంగ్ గెరిల్లా దళాలపై జరుపుతున్న యుద్ధం, నిర్ణయాత్మక దశకు చేరుకున్నట్టేనని దక్షిణ వియత్నామ్‌లో అమెరికా రాయబారి జనరల్ మాక్స్‌వెల్ టైలర్ నిన్న ఇక్కడ చెప్పారు.

నిన్న ఇక్కడ జరిగిన విందులో జనరల్ టైలర్ మాట్లాడుతూ పైవిధంగా చెప్పినట్టు దక్షిణవియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

ఉత్తర వియత్నామ్‌పై ఇటీవల జరిపిన విమాన దాడులను ప్రస్తావించి "ఇంతవరకు ఏమి జరిగినదో అందరికీ తెలుసు. ఇకముందు ఏమైనా జరిగితే అందుకు చింతించవ సింది. హానోయ్ ప్రభుత్వమే" అన్నారు.

కమ్యూనిస్టు దురాక్రమణ చర్యలు పెరిగే కొలదీ, దానిని ప్రతిఘటించే చర్యలనుకూడా అమెరికా విస్తృతం చేస్తుందని, ఆయన తెలిపారు.

"దక్షిణవియత్నామ్‌లో వియత్‌కాంగ్ కార్యకలాపాలను కంట్రోలు చేయాలి. గెరిల్లా దళాలకు నాయకత్వం వహించకుండా ఉత్తర వియత్నామ్‌ను నిరోధించాలి" అని టైలర్ పేర్కొన్నారు.

"విముక్తి యుద్ధం" పేరుతో దక్షిణ వియత్నామ్‌లో కమ్యూనిస్టులు కొనసాగిస్తున్న పోరాటం విజయవంతమైన పక్షంలో ఇదే పద్ధతిని ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలోకూడా అనుసరించడం జరుగుతుందని జనరల్ టైలర్ హెచ్చరించాడు.

అమెరికా, దక్షిణవియత్నామ్‌లు విమాన దాడులద్వారా ఉత్తరవియత్నామ్‌పై వత్తిడి తేవడంతో పరిమితి అంటూ ఏదీ లేదని ఆయన తెలిపారు.

దక్షిణ వియత్నామ్ నుంచి అమెరికా వైదొలగబోదని, అదే సమయంలో మూడవ ప్రపంచయుద్ధంలో తలదూర్చాలని కూడా అమెరికా కోరడం లేదని ఆయన ఉద్ఘాటించారు

దక్షిణ వియత్నాంలో ప్రజలకు భద్రత కలిగించడం ప్రాథమిక అవసరమని, చిరకాలం సమర్థంగా పనిచేయగల ప్రభావమంత్రి సైనిక దళాల ప్రధానాధికారి కావలసి వున్నారని జనరల్ టైలర్ చెప్పారు.

దక్షిణ వియత్నామ్‌లో బాష్పవాయు ప్రయోగం

వాషింగ్టన్, మార్చి 23—అమెరికా సమ్మతి చేస్తున్న బాష్పవాయువును వియత్‌కాంగ్ గెరిల్లాలపై ప్రయోగించడానికి దక్షిణవియత్నామ్ ప్రభుత్వ సైనికదళాలు వినియోగిస్తున్నాయని అమెరికావిదేశాంగ శాఖవారు ఒప్పుకున్నారు. ఇక్కడ ప్రకటించారు.

బాష్పవాయువు తాత్కాలికమైన ఫలితాలను మాత్రమే ఇవ్వగలదని ఇతరదేశాలలో అల్లరిమూక దాడులను చెదరగొట్టడానికి వినియోగించే బాష్ప వాయువు వంటిదేనని పై ప్రకటనలో పేర్కొన్నారు,

ఉత్తర వియత్నామ్‌చే రెండు విమానాల కూల్చివేత

హానోయ్, మార్చి 23—పశ్చిమ ఫిలిప్పీన్ రాష్ట్రంలో ఉత్తర వియత్నామ్ సైనిక దళాలు రెండు శత్రు విమానాలను కూల్చివేసినవని, మరి కొన్ని విమానాలకు తీవ్రనష్టం కలిగించినవని ఉత్తర వియత్నామ్ అధికార వార్తా సంస్థ ప్రకటించింది.

దక్షిణ వియత్నామ్ నుంచి జెట్‌ఫైటర్ విమానాలు నామ్‌కాన్ ప్రాంతంపై నిన్న మధ్యాహ్నం దాడిచేసినవని పైప్రకటనలో తెలియజేశారు.

30 మంది వియత్‌కాంగ్ గెరిల్లాల వధ

సైగాన్, మార్చి 23—మెకాంగ్ డెల్టాలోని బిన్ లాంగ్ ప్రాంతంలో ప్రభుత్వ సైనిక దళాలు వియత్‌కాంగ్ గెరిల్లాలపై మొన్న జరిపిన దాడిలో 30 మంది గెరిల్లాలు మరణించారు, అనుమానంపై మరి 25 మందిని అరెస్టు చేశారు.

అమెరికాకు నిరసన తెలపవలసిందిగా స్టూవర్ట్‌కు లేబరు పార్టీ సభ్యుల తంతి

లండన్, మార్చి 23 — దక్షిణ వియత్నామ్‌లో అమెరికా "గాస్"ను "నపామ్ బాంబు"లను వినియోగిస్తున్నందుకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టూవర్ట్ వాషింగ్టన్ ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలియజేయవలసిందిగా లేబర్ పార్టీ సభ్యులు కొంతమంది నిన్న వాషింగ్టన్‌కు టెలిగ్రామ్ పంపారు.

మైకేల్ స్టూవర్ట్ ప్రస్తుతం, అమెరికా నాయకులతో చర్చలు జరపడానికి వాషింగ్టన్‌లో వున్నారు.

ఈ టెలిగ్రామ్‌పై సంతకాలు చేసిన లేబరు పార్టీ సభ్యులలో మాజీ విదేశాంగ మంత్రి ఏరిక్ నియోల్-బేకర్, ఆర్థర్ బ్లాక్‌బర్న్ (లేబరు పార్టీ పార్లమెంటరీ పక్షం ఉపనాయకుడు). లేబరుపార్టీ కార్యవర్గ సభ్యులు టామ్ డ్రిబెర్, జాన్ యెడెల్సన్, మైకేల్ పుట్, సిడ్నీ సిల్వర్‌మెన్‌లు వున్నారు.

ఈ టెలిగ్రామ్‌లో క్రిందివిధంగా తెలియజేశారు:

"వియత్నామ్‌లో అమెరికా "నాసా వాయువు." "నపామ్ బాంబు" లను వినియోగించడం పట్ల బ్రిటన్‌లోను, పార్లమెంటు వర్గాలలోను కలిగిన ఆందోళనను, కోపాన్ని అమెరికాకు నిరసనగా తెలియజేయవలసింగా కోరుతున్నాము.

"సైగాన్‌లో అమెరికా రాయబారి వియత్నామ్‌లో యుద్ధాన్ని విస్తృతం చేయగలనని బెదరించడం వల్ల కూడా నిరసన తెలియజేయండి".

వియత్‌కాంగ్ దళాలపై "నాసా" వాయు ప్రయోగం; అమెరికా సమర్థన

న్యూయార్క్, మార్చి 23—దక్షిణ వియత్నామ్‌లో వియత్‌కాంగ్ గెరిల్లాలపై ప్రభుత్వ సైనికులు "నాసా"వాయువును ప్రయోగించడం సముచితమేనని అమెరికా అధికారులు నిన్న ఇక్కడ పేర్కొన్నారు,

ఈ "నాసా" వాయుప్రయోగం అంతర్జాతీయ న్యాయ శాస్త్రానికి, విరుద్ధం కాదని విదేశాంగ శాఖవారు తెలిపారు.

విదేశాంగశాఖ పత్రికాధికారి శ్రీ మెలాస్లీ పత్రికల వారితో మాట్లాడుతూ, వియత్‌కాంగ్ గెరిల్లాలు సాధారణ పౌరులతో కలసిపోయినప్పుడు వారిపై ఆయుధాలు ఉపయోగించడం కంటే, ఇటువంటి వాయువును ప్రయోగించడమే మెరుగని చెప్పారు.

అమెరికాలో తయారుచేసిన ఈ వాయువు ఇతర దేశాలలోని బాష్ప వాయువు వంటిదే నవి, దీనిని ప్రయోగించడంవల్ల, దగ్గు, వడిశము, ముక్కు గొంతు నొప్పి, గుండె నొప్పి, వాంతులు కలుగుతవని. ఈ పరిస్థితి రెండు గంటలసేపు వుంటుందని, శత్రువులు ప్రతిఘటించలేని స్థితి కలిగించడానికి వినియోగపడుతుందని ఆయన వివరించారు,

"భారత భూభాగంలో ప్రతి అంగుళాన్ని పరిరక్షించగలము"

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్ హామీ

కలకత్తా, మార్చి 23—పెట్లిగుండ్ ప్రాంతంలో పాకిస్తానీ సాయుధ సైనికులు ఆటోమాటిక్ ఆయుధాలతో నిన్నకూడా పెద్దఎత్తున కాల్పులు సాగించారు.

నిన్నటికి అరు రోజులుగా వారు ఈ కాల్పులు జరుపుతున్నారు.

ఈ కాల్పుల సందర్భంగా నిన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఒక ప్రకటన చేస్తూ ఈ ప్రాంతాలలో ఇప్పటికి పాకిస్తానీ దళాలు కాల్పులు కొనసాగిస్తున్నవని, వీటి ఫలితంగా కొందరు భారతీయులు గాయపడ్డారని అన్నారు.

తప్పనిసరి పరిస్థితులలో భారతీయ సైనికులు కూడా ఎదురు కాల్పులు జరిపారని ఆయన చెప్పారు.

పాకిస్తానీయులు హెచ్చుమీరి, తీవ్రతరమయిన పరిస్థితి ప్రాంతాలకు కూడా తమ కాల్పులను విస్తరించ జేశారు.

అయితే భారత భూభాగంలో ఒక్క అంగుళం ప్రాంతాన్ని అయినా పాకిస్తానీ పోలీసులు ఆక్రమించుకుందుకు అనుమతించబోమని శ్రీ సేన్ సభవారికి హామీ ఇచ్చారు.

ఈ సంఘర్షణలో యిప్పటికి నలుగురు భారతీయ సరిహద్దు పోలీసులు గాయపడ్డారని, కొందరు పాకిస్తానీ సైనికులకు కూడా గాయాలు తగిలినవని అన్నారు,

ఈసారి పాకిస్తానీ చర్యలలో కొత్తదనం అనుసరించబడుతున్నదని, భారతభూభాగంలో అక్రమంగా ప్రవేశించి బాగా వున్న ఇళ్ళపై దాడిచేసి వాటిని తగలబెట్టడంవలింగా పాకిస్తానీ సైనికులు ప్రేరేపిస్తున్నవని సేన్ తెలిపారు.

భారతీయ సైనికుల ఎదురు కాల్పులలో గాయపడిన ఒక వ్యక్తి తాను మరణించే ముందు వాస్తవాన్ని తెలుపుతూ లూటీలకు, గృహదహనాలకు తమను తూర్పు పాకిస్తానీ రైఫిల్ దళాలు ప్రేరేపించినవని తెలిపినట్టు సేన్ వెల్లడించారు.

అవసరమైన చోట్ల పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసులు ఎదురు కాల్పులు జరుపుతున్నారని అయన అన్నారు.

శాసనసభ ప్రతిపక్ష నాయకుల సమావేశం

సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తానీయుల కాల్పులవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం పశ్చిమ బెంగాల్ శాసన సభ్యులలోని ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిన్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ శశాంకశేఖర్ సన్యాల్ చేసిన సూచనను ముఖ్యమంత్రి శ్రీ సేన్ ఆమోదించారు.

కుచ్‌బిహార్ సరిహద్దులో తూర్పు పాకిస్తానీ దళాల కాల్పుల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని చక్కదిద్దడానికి ఇండియాసూచించిన చతుస్సూత్ర పథకాన్ని పాకిస్తాన్ ఆమోదించినందుకు శ్రీ సేన్ నిన్న సంతృప్తి వెల్లడించారు.

శ్రీ సేన్ ఒక ప్రకటనచేస్తూ, పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసులు పాకిస్తాన్ భూభాగంపై అతిక్రమణ జరపలేదని, కాని పరిస్థితిని తూర్పుపాకిస్తాన్ పరిగా అవగాహన చేసుకొనక పోవడంవల్లనే దహనకాండలను, తదితర ప్రాంతాలలోను కాల్పులు జరుగుతున్నవని అన్నారు.

లాతితిల్లా, దుమబారి ప్రాంతంలో ఇంకా పాక్‌దళాల కాల్పులు

ఒక భారతీయునికి గాయాలు

కరీంగంజ్, మార్చి 23— అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలోని లాతితిల్లా-దుమబారి ప్రాంతంలో భారతీయ భూభాగంవైపు తూర్పు పాకిస్తానీ రైఫిల్ దళాలు కాల్పులు జరిపినట్టు అధికారికంగా తెలిసింది.

ఈ కాల్పులు ప్రారంభమై నిన్నటికి రెండు రోజులయింది. పాక్ దళాలు తేలికరకం మరణ తుపాకులతోను, ఆటోమేటిక్ రైఫిల్స్‌తోను కాల్పులు సాగిస్తున్నాయి.

నిన్న పాకిస్తానీయుల కాల్పులవల్ల పుత్నిటీ ఎస్టేట్‌లో ఒక వ్యక్తికి గాయాలు తగిలినట్టు నిన్న రాత్రి అందిన సమాచారం తెలుపుతున్నది.

కొన్ని పశువులుకూడా నశించినవని తెలియవచ్చింది.

అస్సాం వైద్యశాఖ మంత్రి శ్రీ వైద్యనాథ ముఖర్జీ నిన్న లాతితిల్లా ప్రాంతాన్ని సందర్శించారు. అయన సరిహద్దులోని ప్రజలను కలుసుకొని వారి కష్టనష్టాలను తెలుసుకొన్నారు.

గాయపడిన వ్యక్తినికూడా అయన చూసి, అతనిని కరీంగంజ్ ఆసుపత్రికి పంపారు.

అలబామా రాజధానికి పదివేలమంది నీగ్రోల స్వాతంత్ర్య యాత్ర

మార్టిన్ లూథర్‌కింగ్ నాయకత్వాన

సెల్మా, మార్చి 23—

నీగ్రోలకు ఓటింగు హక్కు సాధనకై సుమారు పదివేల మంది నీగ్రోలు, శ్వేతజాతీయులు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ నాయకత్వాన నిన్న ఇక్కడనుంచి మాంట్‌గోమెరికి పాదయాత్ర ప్రారంభించారు.

అలబామా రాష్ట్ర రాజధాని మాంట్‌గోమెరీ చేరడానికి అయిదురోజులు పడుతుంది. సెల్మానుంచి మాంట్‌గోమెరి 50 మైళ్ళ దూరం వున్నది.

ప్రెసిడెంట్ జాన్సన్ ఉత్తర్వుమేరకు ఈ యాత్రలో పాల్గొన్నవారికి కట్టుదిట్టమైన పైనికరక్షణ ఏర్పాట్లు చేయబడినవి.

గాంధీజీకి డాక్టర్ లూథర్‌కింగ్ నివాళులు

ఈ పాదయాత్రను డాక్టర్ లూథర్‌కింగ్ ప్రారంభించడానికి ముందు, ప్రసంగిస్తూ, మహాత్మాగాంధి ఇండియాలో ఉప్పుసత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి ముందు ఆయన నాయకత్వం వహించిన "దండయాత్ర"వలె, తాముకూడా "స్వాతంత్ర్యయాత్ర" జరుపుతున్నామని చెప్పారు.

స్వాతంత్ర్య యాత్రలో పాల్గొన్నవారికి ఆహారం, మంచినీరు మొదలైన సౌకర్యాల నిమిత్తం విస్తృతమైన ఏర్పాట్లు చేయబడినవి. సంచారక వైద్యశాలలనుకూడా ఏర్పాటు చేశారు.

ఈ యాత్ర ప్రారంభించబడడానికి ముందు ప్రేలడానికి వీలుగా సెల్మాలోని మూడు చర్చిలలో బైంబాంబులు పెట్టబడినట్టు పోలీసులు కనుగొన్నారు. ఈ బాంబులను వెంటనే తొలగించి వేశారు.

ఈ యాత్రలో పాల్గొన్నవారు వచ్చే గురువారం నాటికి మాంట్‌గోమెరి చేరుకుంటారు. డాక్టర్ లూథర్‌కింగ్, అలబామా రాష్ట్ర గవర్నర్‌వాలెస్‌కు మెమొరాండం సమర్పిస్తారు. కాని స్వాతంత్ర్యయాత్ర మాంట్‌గోమెరి చేరుకునే సమయానికి గవర్నర్ అక్కడనుంచి వెళ్ళిపోవాలని ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. గవర్నర్ వాలెస్ అట్లాంటాకు వెళ్ళగలరట.

ఈ యాత్ర మొన్ననే ప్రారంభమైంది. కాని శ్వేతజాతీయులు కొంతమంది నీగ్రోలను దూషించి, అవమానించినందువల్ల యాత్ర ఆగిపోయింది. ఈ సందర్భంలో సంఘర్షణలు జరగలేదు.

జాన్సన్ సిటీలో ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, "స్వాతంత్ర్యయాత్ర" జరుపుతున్నవారి రక్షణకు మూడు వేలమంది సైనికులను పంపుతున్నట్టు చెప్పారు. రక్షణ బాధ్యతను అలబామా రాష్ట్రప్రభుత్వం తీసుకోనందుకు ఆయన విస్మయాన్ని ప్రకటించారు.

బర్మింగ్‌హామ్‌లో పైంబాంబులు

బర్మింగ్‌హామ్, మార్చి 23— బర్మింగ్‌హామ్‌లో నీగ్రోలు అధిక సంఖ్యలో నివసిస్తున్న ప్రాంతంలో నాలుగుచోట్ల శక్తివంతమైన పైప్ బాంబులు పుంచబడినవి.

సెల్మా నుంచి బర్మింగ్‌హామ్ 80 మైళ్ళ దూరంలో వున్నది. సెల్మాలో స్వాతంత్ర్య యాత్ర బయలుదేరే సమయంలో బర్మింగ్‌హామ

రాష్ట్రంలో కరువు ప్రాంతాల అభివృద్ధికి రు 25 కోట్లు

చతుర్థ ప్రణాళికలో ఖర్చు చేయడానికి నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

దేశం మొత్తంమీద క్షామ నివారణకు రు 206 కోట్లతో ఒక పథకం రూపొందించినట్టు అసెంబ్లీలో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22 —

రాష్ట్రంలో ఎప్పుడూ క్షామానికి గురిఅయ్యే ప్రాంతాల అభివృద్ధికి చతుర్థ ప్రణాళికలో రు. 25 కోట్లు ఖర్చుచేయాలని నిర్ణయించడం జరిగినదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో ఒక్క ఇంజనీరింగ్ కాలేజి మాత్రమే స్థాపించడం సాధ్యపడుతుందని, ఈ కళాశాలను నాగార్జునసాగర్ వద్ద నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ క్షామప్రాంతాలన్నింటి అభివృద్ధికి ఒక పథకాన్ని రూపొందించ వలసిందిగా కోడుతూ ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షునికి తాను కడచిన మే లో ఒక లేఖ వ్రాసినవి తెలియజేశారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో కూడా ఈ సమస్య అప్పుడప్పుడు ప్రస్తావనకు వచ్చినదని, దేశం మొత్తం మీద క్షామ ప్రాంతాల అభివృద్ధికి రెండు వందల కోట్ల రూపాయలు అవసరం కాగలవని ఆయన చెప్పారు.

ఇందు నిమిత్తం ఇప్పటికే పెక్కు పథకాలను రూపొందించడం జరిగినదని ఆయన అన్నారు.

ఈ విషయమై పరిశీలించి సిఫారసులుచేయడానికి ఒక కమిటీని నియమించవలసిందిగా తాను కేంద్రానికి సూచించానని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

పారిశ్రామికులకు ముడి వస్తువుల సరఫరా

ఒక్క, మధ్య రకం పరిశ్రమలకు ముడి వస్తువుల సరఫరా ఒక సంప్రతింపుల సంస్థకు నియమించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

రోడ్డు రవాణాను హైదరాబాద్ కార్పొరేషన్‌కు అప్పగించే సమస్య

రవాణా సర్వీసులకు, వాటర్ వర్క్సుకు విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన సంస్థలను తమకు అప్పగించాలని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సర్వేశ్వరరావు ప్రశ్నకు మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమాధానం చెప్పారు. అయితే విద్యుచ్ఛక్తి సరఫరాను కార్పొరేషన్‌కు ఇదివీ చేయడానికి విద్యుచ్ఛక్తి సంస్థవాడు అంగీకరించలేదని మంత్రి చెప్పారు.

ఎక్సయిజ్ బకాయిలపై సభ్యుల ప్రశ్నలు

రంగ్రాక్టర్లనుంచి ఎక్సయిజ్ బకాయిల వసూళ్లలో జాప్యం జరగుతున్న విషయంపై సభ్యులు పెక్కు అనుబంధ ప్రశ్నలు అడిగారు. వీటికి ఎక్సయిజ్ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సమాధానం చెబుతూ, ప్రభుత్వం తీసికొన్న చర్యల ఫలితంగా చాలావరకు బకాయిలు వసూలు అయినవని. ఇంకా ఒక శాతం మాత్రమే వసూలు కావలసివున్నదని తెలియజేశారు.

మూడుమాసాలకు చెల్లించవలసిన డబ్బును మాత్రమే ప్రభుత్వం కంట్రాక్టు దారులనుంచి దరావత్తుగా తీసికొంటున్నదని మంత్రి తెలియజేశారు. చాలాకాలంగా చెల్లించవలసిన బకాయిలను రద్దుచేయడం జరిగినదని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ వద్ద ఇంజనీరింగ్ కాలేజి

శ్రీ ఎన్. జగన్నాథం వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రామచంద్రపురంలో ఒకటి, నిజామాబాద్‌లో ఒకటి, గుంటూరులో ఒకటి మొత్తం మూడు కాలేజీలను స్థాపించాలని ఆదిలో నిర్ణయించడం జరిగిందని కాని, అవసరమైన సహాయాన్ని ఇవ్వడానికి కేంద్రం సంసిద్ధంగా లేనందున ఒక్క కాలేజిని మాత్రమే నెలకొల్పాలని నిర్ణయించడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ కాలేజీ స్థాపనకు పునరావృతంకాని వ్యయం 57 లక్షల రూపాయలవుతుందని, పునరావృతమయ్యే వ్యయం ఏటేటా ఏడు వందల అదల రూపాయలవుతుందని ఆయన వివరించారు.

ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు అనుమతిస్తారా అని అడుగగా, "కాపిటేషన్ ఫీజు"ను వసూలు చేయని పక్షంలో అట్టి కాలేజీల స్థాపనకు అంగీకరిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. కొత్తగా మరికొన్ని కాలేజీలను స్థాపించడం కంటె వున్నకాలేజీలలోనే విద్యార్థుల సంఖ్యను పెంచడం బాగుంటుందని ఆయన అన్నారు. చతుర్థ ప్రణాళికా కాలంలో సాంకేతిక విద్యపైన 10 కోట్ల రూపాయలు వెచ్చించ బడుతుందని ఆయన వెల్లడించారు.



ప్రధాని శాస్త్రి మొన్న హైదరాబాద్ వచ్చినపుడు విమానాశ్రయంవద్ద ఆయనకు గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి ఫొటో

కూచ్‌బిహార్ - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో ప్రశాంత పరిస్థితి

నెలకొల్పడానికి ఇండియా సూచించిన చతుస్సూత్ర ప్రణాళికకు కరాచీ ఆమోదం

లోకసభలో విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23—

తూర్పు పాకిస్తాన్-కూచ్‌బిహార్ జిల్లా సరిహద్దు ప్రాంతాలలో మామూలు పరిస్థితిని నెలకొల్పే నిమిత్తం ఇండియా ప్రతిపాదించిన చతుస్సూత్ర పథకాన్ని పాకిస్తాన్ ఆమోదించిందని విదేశాంగ శాఖామంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో ప్రకటించారు

పాకిస్తాన్ హైకమిషనర్ విదేశాంగ శాఖ కార్యదర్శిని మర్యాదాపూర్వకంగా కలవనుకొని తన ప్రభుత్వ ఆమోదాన్ని తెలిపారని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

(అంతకుముందు రాజ్యసభలో సరిహద్దు ప్రాంతాల పరిస్థితి గురించి ఆయన ఒక ప్రకటన చేశారు. కాని, అప్పటికి ఈ వార్త ప్రభుత్వానికి అందలేదు.)

కాల్పుల విరమణకు వెంటనే ఏర్పాట్లు చేయవలసిందిగా తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళాలకు సరిహద్దు పోలీసు బలగాలకు ఆ దేశం జారీ చేస్తానని పాకిస్తాన్ ప్రతిపాదించిందని ఇలా జరిగినప్పుడు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కూడా సరిహద్దు పోలీసు పటాలాలకు కాల్పులను విరమించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయగలదని ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శుల సమావేశానికి కూడా పాకిస్తాన్ అంగీకారం తెలిపిందని ఆయన వెల్లడించారు. ఈ విషయం ఒక ప్రకటన రేపు వెలువడ వచ్చునన్నారు.

పాకిస్తానీ ప్రాంతం దహగ్రామ్‌కు భారతదేశ భూభాగంగుండా తన ప్రజలకు సాంకేతికారుల అనుమతితో పంపిస్తానని, కావలసిన "వీసా"లు ఇవ్వమని డక్కాలో వున్న ఇండియన్ హైకమిషనర్‌ను కోరగలనని పాకిస్తాన్ తెలియజేసిందని ఆయన అన్నాడు.

పాకిస్తాన్‌లోవున్న దహగ్రామ్ వాస్తవ్యులు భారతదేశ భూభాగంగుండా దహగ్రామ్‌కు వెళ్ళడానికి ఎట్టి అభ్యంతరం వుండదని, అవసరమైన ఏర్పాట్లను స్థానికాధికారులు చేస్తారని ఆయన పేర్కొన్నారు.

ఒక దేశ ప్రాంతానికి చెందినవారు మరొక దేశ ప్రాంతంగుండా రాకపోకలు సాగించడానికి ఏర్పాట్లుచేసే విషయమై ప్రధాన కార్యదర్శుల సమావేశంలో చర్చలు జరుగగలవని ఆయన విశదీకరించాడు.

ఇటీవల జరిగిన సంఘర్షణలలో భారతదేశానికిచెందిన ఒక్క అంగుళం భూభాగాన్నికూడా పాకిస్తాన్ ఆక్రమించుకోలేదని, పాకిస్తాన్‌లో వున్న భారత దేశ ప్రాంతాలు భారత భూభాగంగానే వున్నాయని ఆయన ఉభయ సభలలోను ప్రశ్నలకు సమాధానంగా ప్రకటించాడు.

తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళాలలోను, "అన్సార్స్"లోను వీరోచితంగా, సాహసోపేతంగా పోరాడారని పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసు బలగాలను ప్రశంసిస్తూ వారికి శ్రీ స్వర్ణసింగ్ తోహద్దు చేసినప్పుడు సభికులు సుదీర్ఘమైన హర్షధ్వానాలు చేశారు.

సింహళం ఎన్నికలలో తొలి పలితం

శ్రీ లంకా ఫ్రీడమ్ పార్టీ అభ్యర్థి గెలుపు

కొలంబో, మార్చి 23— సింహళం జనరల్ ఎన్నికల పలితాలను ప్రకటించడం నేడు ప్రారంభించారు. మొదటి ఫలితం వివరాలు ఇలా వున్నాయి:

శ్రీ లంకా ఫ్రీడమ్ పార్టికి చెందిన శ్రీ పి. ఎమ్. బి పెన్నెకూన్ 1,216 ఓట్లుమెజారిటీతో గెల్చారు. యునైటెడ్ నేషనల్ పార్టీ, మహాజన ఏకీకృత పెరుమన పార్టీల అభ్యర్థులు ఓడిపోయారు. చివరి అభ్యర్థి ధరావత్తును కూడా కోల్పోయాడు.

విజయవాడలో కలరావల్ల ఇద్దరిమృతి

కొన్ని ప్రాంతాలలో మశూచి కూడా వున్నట్టు హెల్త్ ఆఫీసర్ ప్రకటన

విజయవాడ, మార్చి 22— 13 నుంచి 20 వ తేదీవరకు పట్టణంలో మొత్తం అయిదుమందికి మశూచి వ్యాధి సోకి 3 మంది వీరిలో శివాలయం వీధిలో వట్టూరికి, రోకళ్ళ పాలెంలో ఒకరికి ఈవ్యాధి సోకింది. మశూచి వలన మరణాలు పట్టణంలో ఇంతవరకు సంభవించలేదు.

పట్టణంలో ఇదివరకు మశూచి ప్రబలిన ప్రాంతాలలో ఈవ్యాధి ఇప్పుడు సోకడంలేదు.

ఈ వారం రోజులలోను 743 ప్రైమరీ వాక్సినేషన్‌లు, 5 000 రీవాక్సినేషన్‌లు చేయడమైనాయి.

అదే కాలంలో నీరుగుంటికి కలరా సోకగా ఇద్దరు మరణించారు.

బాపట్లపేట, పెద్దావీపేట, రేపూరుపురం భావన్నారాయణ వీధిలో కలరా వున్నట్టు సమాచారం అందింది. మున్సిపాలిటీ ప్రజారోగ్య శాఖ సిబ్బంది వారు ఈ ప్రాంతాలలో టీకాలు వేస్తున్నారు. విరోధక చర్యలు చేపట్టుకొంటున్నారు.

పై వివరాలను మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీ టి. సోమసుందరం తెలియజేశారు.

మద్రాసు-విజయవాడ రైలుమార్గం

విద్యుదీకరణ చేసే విషయం పరిశీలనలో కలదట

మద్రాసు, మార్చి 22— మద్రాసు-విజయవాడ రైలుమార్గాన్ని విద్యుదీకరణచేసే ప్రతిపాదన రైల్వే బోర్డు, ప్లానింగ్ కమిషన్ల పరిశీలనలో కలదని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ బి. వి. గంగూలీ నే డిక్కడ చెప్పారు.

ఈ పథకాన్ని చతుర్థ ప్రణాళికలో ప్రారంభించవచ్చునని తాను ఆశిస్తున్నానని శ్రీ గంగూలీ తెలియజేశారు.

మద్రాసు-హౌరామెయిల్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లను స్పెషల్ ఒకటవ శేదీనుంచి డీసెల్ ఇంజన్‌లతో నడుపుతారని, వాటి పెట్టెల సంఖ్యను 13 నుంచి 16 కు పెంచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

విజయవాడ వద్ద కృష్ణానదిపై నిర్మిస్తున్న రెండవ రైలు వంతెన ఈ సంవత్సరాంతానికి పూర్తికాగలదని ఆయన తెలియజేశారు.

ఈ ప్రధానరైలుమార్గానికి వ్యతిరేకంగా ఈరోడ్ మధ్య ఆర్కోణం రేణిగుంటల మధ్య జంట రైలుమార్గాల నిర్మాణం పూర్తి కాగలదని శ్రీ గంగూలీ వెల్లడించాడు.

గోదావరిపై రైలువంతెన నిర్మాణం వచ్చే ప్రణాళికలో పూర్తి అవుతుందని తెలియజేశారు.

నికిందరాబాద్ కేంద్రంగా ఏర్పడనున్న కొత్త రైల్వేమండలం విషయమై తమకు ఎట్టి వర్తమానం చేరలేదని, దానికి సంబంధించిన విషయాలను సెంట్రల్ రైల్వేవారు పరిశీలిస్తుండవచ్చునని శ్రీ గంగూలీ చెప్పారు

శ్రీ రాధాకృష్ణన్‌కు కంటి ఆపరేషన్

లండన్, మార్చి 23 — రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు నేడిక్కడ ఒక ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేశారు.

ఆయన ఎడమ కంటిలో వున్న "కాటరాక్ట్"ను తొలగించడానికి ఈ ఆపరేషన్ జరిగింది.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాలదాడి

సైగాన్, మార్చి 23 —ఉత్తర వియత్నాంలోని సైనిక స్థావరాలపై విన్న అమెరికా వైమానిక దళానికి చెందిన ఎనిమిది జెట్ విమానాలు దాడి చేశాయి.

ఈ దాడి ఉత్తర వియత్నాంపై కొత్త విమాన దాడికి నాంది అని అమెరికా సైనిక ప్రతినిధి అన్నాడు.

"పారిశ్రామికీకరణకు సత్వర చర్యలు గైకొనాలి"

అసెంబ్లీలో పరిశ్రమల పద్దుపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22—

పారిశ్రామికీకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన దృక్పథంతో ఆలోచించడం అవసరమని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు అసెంబ్లీలో చెప్పారు,

పరిశ్రమల పద్దుపైన రెండు రోజుల అయినా నష్టంమీద నడుపూ వుంటే వాటి పేర్లను వ్యక్తులకు అమ్మడానికి ప్రభుత్వం వెనుకాడరాదని ఆయన సూచించాడు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ బండారు నాగభూషణరావు మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో గండి రామవరం ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టాలని సూచించాడు. ఈ ప్రాజెక్టు క్రింద లక్ష ఎకరాలు పాన కాలవని ఈ భూములు వేద్యానికి సహకార సంఘాలను స్థాపించేయాలని ఆయన అన్నాడు.

పరిశ్రమలు విపరీతంగా లాభార్జన చేయడానికి కారణం ధరలు పెంచడమేనని, అధికోత్పత్తికావని శ్రీరామ గోపాలరెడ్డి అన్నాడు.

శ్రీ వి. రామారావు, శ్రీ పి. శ్యామసుందరరావులు కూడా మాట్లాడారు.

రక్షణ శాఖ రిటైర్డ్ అధికారులు

పరిశ్రమల నిర్వహణలో శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 23—పరిశ్రమల నిర్వహణలో శిక్షణ పొందిన రక్షణ శాఖ రిటైర్డ్ అధికారుల సేవలను ఉపయోగించుకోవలసిందిగా పబ్లిక్, ప్రయివేట్ వ్యాపారులకు మొన్న రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ విజ్ఞప్తి చేశారు.

సూచింపు ఉత్సవంలో శ్రీ థామస్ ప్రసంగించారు. 17 మంది రక్షణశాఖ రిటైర్డు అధికారులకు నియామకపత్రాలు నందించాడు. వదలి విరమణచేసిన రక్షణశాఖ అధికారులు అవసరం కలుపుకోవలసినవారని ఆయన అన్నాడు. పరిశ్రమల నిర్వహణలో సుశిక్షణ తదుపరి వారు దేశ ఆర్థికాభివృద్ధికి ఉపకరించగలరని ఆయన అన్నాడు.

విచిత్ర రక్షణ సంస్థలు కూడా వీరిని తీసుకోవడానికి ప్రయత్నిస్తాయని చెప్పాడు.

వాణిజ్యవారాల పాటు వీరికి ఈ శిక్షణ ఇస్తారు.

ఢిల్లీ టెస్టులో ఇండియా ఘన విజయం

ఏడు వికెట్లు తేడాతో న్యూజిలాండ్ ఓటమి

న్యూఢిల్లీ, మార్చి 23—

నే డిక్కడ ముగిసిన అబుదు క్రికెట్ టెస్ట్ పోటీలో భారత జట్టు న్యూజిలాండ్ జట్టుపై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

ఇండియా, న్యూజిలాండ్‌కు మధ్య జరుగుతూ జరిగిన నాల్గవ క్రికెట్ టెస్టు పోటీలోనే ఇదొకటి. ఢిల్లీ అత్యంత అనుకూలంగా వున్నాయి. అయితే, ఇదొకటి జట్టు ప్రతిభతో ముగియగా ఢిల్లీ టెస్టులో ఇండియా గెలుపొందని రబ్బర్ పొందింది.

న్యూజిలాండ్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 272 పరుగులకు అంతా ఔటయ్యారు. అర్థరాత్రి ఇండియా గెలవాలంటే 55 నిమిషాలలో 70 పరుగులు చేయవలసి వుంది. అయితే పర్యటకులు నజాకీల ప్రతిభవల్ల ఆట ముగియడానికి 15 నిమిషాల ముందుగానే భారత జట్టు 73 పరుగులు చేసి క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై తన ఆధిక్యతను నిరూపించుకొన్నది.

ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 405 పరుగులు డిక్లేర్ చేయడం, న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్‌లో పెంకటరాఘవన్ వల్ల వికెట్లు నష్టపరచడం ఇండియా గెలవడానికి కీలుగా పరిణమించాయి.

భారత జట్టులో వర్గోలు రెండోరోజు 200 పరుగులు చేయడం, ఢిల్లీ టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో వెంకటరాఘవన్ బ్యాట్స్‌మన్‌గా రాణించడం.

స్కోర్ వివరాలు :

న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ 365. ఇండియా మొదటి ఇన్నింగ్స్ ఎనిమిది వికెట్లు నష్టానికి 405 పరుగులు

న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్: టేలర్ 0. డాల్డ్ 77. మోర్టాల్ 6. కాంగ్‌డన్ 7. రేడ్ 22. పట్‌క్లిన్ 56. టైలర్ 8. టాలాట్ 6. కాలిఎట్ 56. కాటరన్ (నాటౌట్) 27. వార్డ్ 0.

ఇండియా రెండవ ఇన్నింగ్స్: వర్గోలు (నాటౌట్) 27. ఇంజనీర్ 8. జయసింహా 1. పటౌడీ 30. హనుమంతసింగ్ (నాటౌట్) 7.

వికెట్ల పతనం 1.0. 2.10. 3.33. టైలర్ 4.0.31.1. కాటరన్ 6.0.28.0. రేడ్ 1.0.3.1. పట్‌క్లిన్ 0.1.0.4.0.

"జనాభా పెరుగుదల రేటును అరికట్టాలి"

లేనిపక్షంలో దేశాభివృద్ధి కృషి విఫలం కాగలదని టి.టి.కె. ప్రకటన

రాజ్యసభలో బడ్జెట్టుపై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 22—

జనాభా పెరుగుదల రేటును అరికట్టడానికి చర్యలు తీసికొనని పక్షంలో ప్రణాళికలు ఎంతమొత్తాన్ని ఒప్పుచేసినా ఉపయోగం వుండబోదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో ఉద్ఘాటించాడు.

బడ్జెట్టుపై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ ఈ విషయాన్ని గుర్తించే కలుగుండ విదుర్తనకు ఎక్కువ చర్చ జేయవలసి వున్నదని అన్నాడు. మొత్తం ప్రణాళికా పెట్టుబడిలో 2.25 శాతం ఇండుకు ఖర్చు చేసిన అది ఎక్కువ కాబోదని ఆయన చెప్పారు.

ప్రస్తుతానికి ఇంకుకు నది కోట్ల రూపాయలను అప్పు చేయవలసివచ్చిందని ప్రభుత్వం సంకల్పించి అరదని చెప్పాడు.

వ్యవసాయదారులకు చీలుగా ఇంధనం నిమిత్తం డీసెల్ ఆయిల్‌పై సుంకాన్ని తగ్గించాలన్న సూచనను తాను సూక్ష్మప్రాయంగా అ మో దిం చ న్నా న ని, అయితే ఐన్సులను నడపడానికి డీసెల్ ఆయిల్‌ను ఉపయోగిస్తున్నదీ, వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నదీ ఎలా కనుగొనాలో తనకు బోధపడడంలేదని ఆయన అన్నాడు. ఈ విషయంలో డీసెల్ ఆయిల్‌ను వ్యవసాయ పనులకు ఉపయోగించేవారికి ఇతర విధాలా కొత్త న్యాయ కల్పించడానికి ప్రభుత్వం యత్నించగలదని అయన అన్నాడు.

వ్యవసాయ పనులకు డీసెల్ ఇంజన్‌లను కొనేవారికి రబ్బీలు ఇవ్వడానికి తాను సిద్ధంగా వున్నానని ఆయన చెప్పాడు.

"కంపెనీలపై పన్నులను తగ్గించడం సాధ్యపడదు"

కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహమిచ్చే నిమిత్తం కంపెనీల నుంచి ప్రస్తుతం వస్తున్న ఆదాయాన్ని వదులుకొనడానికి తాను సిద్ధంగా లేనని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పాడు.

కంపెనీలమంచి పన్నే ఆదాయంలో కొంతభాగాన్ని వాటి అభివృద్ధికి వినియోగించడానికి తాను సిద్ధంగా వున్నానని ఆయన సూచనప్రాయంగా చెప్పాడు.

భవిష్యత్తులో పారిశ్రామికసంస్థల అభివృద్ధికి, విస్తరణకు తోడ్పడ్డానికి వీలుగా బడ్జెట్టు ప్రతిపాదనలు కలవని శ్రీ కృష్ణమాచారి అన్నాడు.

విదేశ మారకద్రవ్యం పరిస్థితి పరిస్థితి దృష్ట్యా దిగుమతి చేయ వస్తువుల విషయంపై మూడేళ్ళ వినియోగపు రెస్ట్రిక్షన్ పరిశీలించి అర్థిక మంత్రి సమర్పించాడు.

పెట్టుబడులపై ఆదాయం పన్ను తగ్గించి నవి చేయకుండ్వారా పన్ను ఆదాయం పైన పడిన పన్నులలో తేడా, ప్రత్యక్ష పన్నుల ప్రతిపాదనలలో ఇతర అంశాలను శ్రీ కృష్ణమాచారి సమర్థించాడు.

చతుర్థప్రణాళికలో పేదో ఒకరకమైన పన్నుల్ప్రత్యేక్షరణ జరిగే అవకాశం లేకపోలేదని అయన చెప్పాడు.

స్టాక్ మార్కెట్లను గురించి ప్రస్తావిస్తూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో అది ఒక పాత్ర నిర్వహించవలసి వున్నదని, అది అందుకు అనుగుణంగా వ్యవహరించగలదని దానికి అదనపు కొత్త సంస్థలను కొనుక్కొనవలసి వస్తుందని శ్రీ టి. టి. కె. చెప్పాడు.

సోమవారంనాడు అసెంబ్లీ ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 23— ప్రభుత్వ ఉద్యోగుల, అంచనాల సంఘాలకు పోటు వారంనాడు ఎన్నికలు జరుగనున్నాయని స్పీకర్ విన్నవించారు. ఈ జంటలకు ఇలా ఎన్నికలు జరుగడం ఇదే ప్రథమం. ఏకగ్రీవాభిప్రాయంతో ఈ సంఘాల నిర్మాణం ఇదివరకు జరుగుతూ వుండేది.

పెత్తందారు

"పదవీ వ్యామోహం"

మహబూబ్ నగర్‌లో జిల్లా నాటక పోటీలు

జిల్లా పరిషత్ ఛైర్మన్ అధ్యక్షతన

మహబూబ్‌నగర్, మార్చి 23 — మహబూబ్‌నగర్ జిల్లా నాటక పోటీలు ఇటీవల జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షతన ఇక్కడ జరిగాయి. జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ సూర్యనారాయణ అతిథులకు, సభికులకు స్వాగతంచెప్పారు. శ్రీ రెడ్డిగారి అధ్యక్షోపన్యాసంతో నాటక పోటీలు గత ఆరు సంవత్సరాలనుంచి జరుగుతున్నాయన్నారు నటీనటుల అభినయ కౌశలాన్ని పెంపొందించడానికి, ప్రజలలో ప్రణాళికా పరిజ్ఞానం కలిగించడానికి ఈ పోటీలు ఉపయోగిస్తాయన్నారు. చేనేత రక్షణ కృషి, ప్రణాళికలను గురించి వివరించే నాటకాలను, బుర్రకథలను పోటీలకు స్వీకరించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

మునిసిపల్ చైర్మన్ (శ్రీ రంగయ్యమాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యకలాపాలలో పాలొని తమ ప్రతిభలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికై అమలు జరుగుతున్న అనేక పథకాలలో సహకరించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత అత్యవసర దశలో ఈ పోటీలు ప్రజలలో ప్రచారానికి బాగా ఉపయోగ పడతాయన్నారు. హరికథలు, యక్షగానాలు మొదలైనవి పూర్వం బాగా ప్రచారంలో ఉండేవని, మారుమూల గ్రామప్రాంతాలలో కూడ రామాయణ, మహాభారత కథలను ప్రదర్శించడం జరిగేదన్నారు. నైతిక ప్రవర్తనకు స్థిరత్వాన్ని కల్పించి జాతి సమైక్యతకు ఇవి తోడ్పడ్డాయన్నారు. "కళలకోసమే" అనేసూత్రం "కళ ప్రజలకోసమే" అని మారిందని ఆయన అన్నారు తరువాత "వైనాద్రోహం" బుర్రకథ "కలసి బతుకుదాం" నాటక ప్రదర్శన జరిగాయి. శ్రీ రెడ్డి సభికులకు బహుమతి ప్రదానం కావించారు. శ్రీ సూర్యనారాయణ వందనసమర్పణ చేశారు.

కృష్ణాజిల్లాలో కలరా వల్ల మొత్తం 122 మంది మృతి

వ్యాధి అదుపులోకి వచ్చినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, మార్చి 23 —

కృష్ణాజిల్లా గ్రామీణ ప్రాంతాలలో ఇటీవల సంభవించిన కలరా ఉధృతం పూర్తిగా అదుపులోకి వచ్చినట్టు తెలుస్తున్నది. ఈ నెల రెండవ తేదీనుంచి 20 వ తేదీవరకు ఈ వ్యాధి 270 మందికి సోకగా 106 మంది చనిపోయినట్టు ఇక్కడకు అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ నెల రెండునుంచి 21వ తేదీ వరకు బందరు మునిసిపల్ ప్రాంతంలో ఈ వ్యాధి 54 మందికి సోకగా అయిదుగురు చనిపోయారు. పిఠాపురం ఇక్కడ ప్రభుత్వ అనుమతిలో ఇప్పటివరకు 78 లో 11 మంది దవిపోయారు. 13 నుంచి 20వ తేదీవరకు ఈ వ్యాధి అవనిగడ్డ సమితిలో అయిదుగురికి సోకగా ఒకరు, మొవ్వ సమితిలో తొమ్మిదిమందికి సోకగా ముగ్గురు, బందరు సమితిలో తొమ్మిదిమందికి సోకగా పేరుగురు, గన్నవరంసమితిలో సోకిన ఒక్కడు మరణించాడు. ప్రస్తుతం ఈ సమితులలో వ్యాధి పూర్తిగా అదుపులోకి వచ్చింది.

కలరావ్యాధి రిపోర్టు కాబడిన కంకిపాడు, ఉయ్యూరు, గన్నవరం, పైలవరం, ఐనటు మిల్లి సమితిగ్రామాలలో ప్రస్తుతం ఈ వ్యాధి పూర్తిగా నివారించబడింది. రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. కామేశ్వరరావు అసిస్టెంట్ ఎపిడిమియాలజిస్ట్ డాక్టరు శ్రీ ఎం. వి. అప్పారావు కలరాప్రాంతంలో పర్యటించారు. జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి. వెంకటేశ్వరరావు తమ నివేదికలో 20 రోజులపాటు రాత్రింబగళ్ళు పనిచేసిన కృషి ఫలితంగా ఈవ్యాధి పూర్తిగా అదుపులోకి వచ్చింది. కృషిలోపం జరిగితే చేలమంది మృత్యువాత పడేవారని ఇక్కడ భావిస్తున్నారు.

కలరా వ్యాప్తిలోవున్న గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికి సుమారు 80 వేల మందికి పైగా నూరిమందులు ఇచ్చారు. గుంటూరు, నెల్లూరునుంచి వచ్చిన ఆరోగ్య సిబ్బంది కొద్ది రోజులలో ఇక్కడనుంచి తమ జిల్లాలకు వెళ్ళనున్నారు. జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. వెంకటేశ్వరరావు ఈ వ్యాధి నిరోధక చర్యల సమయంలో తనకు తోడ్పడిన సమితి, పర్‌సంచ్, అధ్యక్షులకు, ప్రజలకు కృతజ్ఞత తెలిపారు.

ఢాకా నిసిపాటులకు వచ్చిన కూలివారి వల్ల, శివరాత్రి తిరణాలవల్ల, పొలాలలో ఎండ్రిన్ కలిసిన నీరు త్రాగడంవల్ల ఈ వ్యాధి ఈ జిల్లాలో వ్యాపించి వుంటుందని భావించబడుతున్నది.

బందరు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. వి. ఎ. సుబ్బారావు ప్రత్యేక శ్రద్ధ తీసికొని త్రాగేనీటిలో మందులు కలిపించారు 13 623 మందికి నూరిమందులు ఇచ్చారు.

శబ్ద సౌకుమార్యం, అక్షర రమ్యత

కవులు పాటించాలని రేపల్లె సభలో శ్రీ కరుణశ్రీ అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, మార్చి 23 — జి.ఎల్.ఎల్. ఎ. రేపల్లె ప్రాంచి 11వ వార్షికోత్సవం స్థానికి "చంద్రమౌళి భవనం"లో 21 వ తేదీన జరిగింది. రెండురోజుల కార్యక్రమంలో మొదటిరోజు ఉదయం వల్లపల్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ టి. రాధాకృష్ణమూర్తి పతాకావిష్కరణ చేశారు. భక్త హరిబాబు చిత్రకళా ప్రదర్శనకు రేపల్లె పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. బుచ్చిరావు ప్రారంభోత్సవం చేశారు.

సాయంకాలం జరిగిన సారస్వత సమావేశంలో "కరుణశ్రీ" (శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి "సాహితీ సౌందర్యం" గురించి ఉపన్యసించారు. కవిత్వరచనకు పూనుకొనిన ప్రతి కవి తన కవిత్వంలో ముఖ్యంగా శబ్ద సౌకుమార్యం, అక్షర, నద, భావ సౌందర్యాలను మేళవించి రచించాలని, అట్టి కవిత్వం రసజ్ఞులకు హృదయస్పందనం కావించడమేగాక హృదయానికి హత్తుకుపోతుందని తెలిపారు. సభకు రేపల్లె పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు. జి. ఎల్. ఎల్. ఎ కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వర్లు గ్రంథాలయాల స్వరూపాన్ని గురించి తెలిపారు. ప్రథమంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యల్లాప్రగడ వెంకట శివమబ్బారావు స్వాగతం చెప్పారు. లైబ్రేరియన్ శ్రీ మస్తాన్‌రావు నివేదిక చదివారు. ఉదయం జరిగిన సారస్వత సమావేశానికి శ్రీ పోలవరపు రామకృష్ణమ్మ అధ్యక్షత వహించారు. శ్రీ కవుతా కవకసుందర శాస్త్రి, శ్రీ కొండూరి నీలారామయ్య ఉపన్యసించారు.

పాలకొల్లులో శ్రీ సంగినీడి ఆంజనేయులు మృతి

పాలకొల్లు, మార్చి 23 — శ్రీ సంగినీడి ఆంజనేయులు తమ 81 వ ఏట 22 వ తేదీన ఇక్కడ తమ స్వగృహమందు మృతి చెందారు. ఈయన కొంతకాలం స్థానిక పురపాలక సంఘసభ్యులుగా వున్నారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు.

ఇటీవల హైదరాబాద్‌జిల్లా చేవెళ్ళలో గ్రామసహాయక శిక్షణ శిబిరానికి మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

కృష్ణాజిల్లాలో ప్యాకేజి పథకం

నాలుగు లక్షల వ్యయంతో 13 సమితులలో అమలు; ప్రత్యేక అధికారి నియామకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 23 — కృష్ణాజిల్లాలోవున్న 17 బ్లాకులలోని 13బ్లాకులలో ప్యాకేజి పథకం అమలులో వున్నది. జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, మాజిపేడు బ్లాకులు మెరక ప్రాంతం అవడంవల్ల నీటి వసతులు సరిలేనందువలన ఈ ప్యాకేజి పథకం ఆ ప్రాంతాలలో అమలు జరుపలేక పోయారు 1964-65 సంవత్సరానికి కృష్ణాజిల్లాలో ప్యాకేజిపథకం అమలు జరపడానికి నాలుగు లక్షల 37 వేల రూపాయలు కేటాయించబడింది. జిల్లాలో వ్యవసాయ అదనపు అధికారులు 18, గ్రామస్థాయి సేవకులు 90 మందికి అదనంగా నియమించి ప్యాకేజి పథకాన్ని ప్రవేశపెట్టారు.

ప్రత్తి, వేరుశనగ పంటలను అదనంగా పండించడానికి. ప్యాకేజి పథకాన్ని విస్తరింపజేయడానికి అమలు జరుపుతున్నారు. జిల్లాలో పథకం అమలు జరగడంవల్ల 10 నుంచి 30 శాతం వరకు ఉత్పత్తి పెరిగినదని అంచనా వేయబడింది. ఈ సంవత్సరం 15,400 ఎకరాలలో ప్రత్తి సాగుచేయబడినది. వచ్చే సంవత్సరం 25 వేల ఎకరాలకు విస్తరింపచేయాలని సంకల్పించారు.

రైతులకు కావలసినంత రసాయనిక ఎరువులు ఈ జిల్లాకు దిగుమతి కానందున రైతులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు. జిల్లాలో ఈ పథకాలను అమలుజరిపి పథకాలను మరింతగా పొందేందుకు శ్రీ అద్దంకి సుబ్రహ్మణ్యంగారిని ప్రత్యేక వ్యవసాయ ఉత్పత్తి శాఖాధికారిగా ప్రభుత్వం నియమించింది

మద్రాసు రాష్ట్రంలో ఇండియా రక్షణ నిబంధనలకింద జరపరి అక్రమ నాటికి 97 మంది ధాన్యం వర్తకులను అరెస్టు చేసినట్టు మార్చి 22 వ తేదీన అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తెలియజేశారు.

30 లక్షల వ్యయంతో గొఱ్ఱెల పెంపకపు కేంద్రం

నెల్లూరుజిల్లాలో అభివృద్ధిక పరిషత్ ఛైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి విజ్ఞప్తి

గూడూరు పశువుల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో శ్రీ కృష్ణారెడ్డి వదాన్యతకు ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, మార్చి 23 —

రాష్ట్రరాజ్యసమితి ప్రత్యేక నిధితో రు. 30 లక్షలు వ్యయం కాగల కేంద్ర గొఱ్ఱెల పెంపకపు క్షేత్రానికి నెల్లూరు జిల్లాలో విశాలమైన, అనువైన స్థలం కావలసిందని, ఈ పథకం అటవీ శాఖవారి సహాయంతో అమలు జరగేటట్టు చూడాలని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

కోవూరు రైతు ప్రముఖులు గూడూరు పట్టణ మైకో ఎక్స్‌పోర్టర్, వదాన్యులు శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డి పదివేల రూపాయల వ్యయంతో నిర్మించి ఇచ్చిన పశువైద్య అనుమతి భవనానికి పశువైద్య శాఖ డైరెక్టర్, పాల కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు, ఇటీవల ప్రారంభోత్సవం చేశారు సభకు కానమందరి పట్టుగల శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గూడూరులో పశువైద్య అనుమతి భవన నిర్మాణానికే గాక గూడూరు కాలేజీకి రు. 1,25 000 లు పైకం వెంటనే ఇవ్వడం శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డి దాతృత్వానికి ప్రబల నిదర్శనమని ప్రశంసించారు. వీరిని ఆదర్శప్రాయంగా తీసికొని పురప్రముఖులు సేవాతత్పరతతో ముందుకు రావలసినదిగా అర్థిస్తారు. జిల్లాలో నెల్లూరు, కోవూరు, కావలి, ఆత్మకూరు, మిరపాడు మిగత పశువులు ఆస్పత్రులు మెట్ట ప్రాంతాలలో, కత్తిలేరు [illegible] వున్నారని, వీరంతా [illegible] అభివృద్ధిపరచాలని వక్కాణించారు.

వున్నారని, పశువుల అనువత్రులు జిల్లాలో విరివిగా నెలకొల్పమని ఆయన అభ్యర్థించారు.

శ్రీ నెంబల్లి సుబ్బారెడ్డి ఉపన్యసిస్తూ తమ సంపాదనలో నాల్గవభాగం దానం చేస్తానని "భవనదాత" శ్రీ కృష్ణారెడ్డి తనతో చెప్పినట్టు వెల్లడించారు.

[illegible] రేపాల లక్ష్మీ నరసారెడ్డి ప్రసంగించిన పశువైద్య డైరెక్టర్ శ్రీ పి. ప్రభాకరరావు ఉపన్యసిస్తూ భవనదాత శ్రీ కృష్ణారెడ్డి ఔదార్యాన్ని కొనియాడారు. నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం గాంధిన 13 లక్షల గొఱ్ఱెలతో మూడులక్షల గొఱ్ఱెలు ఏపేటా మద్రాసుకు ఎగుమతి చేయబడుతున్నవని, వాటి సంపద అభివృద్ధికై పోషక క్షేత్రాలు అవసరమన్నారు. పశుసంపద అభివృద్ధి చెందడంలో ఎక్కువశ్రద్ధ తీసికొనాలని ఆయన రైతులను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గొఱ్ఱెల పెంపకానికి 14 లక్షలు, ఆవులు, బర్రెలు పెంపకానికి 60 లక్షల రూపాయలు ప్రత్యేకించినదని [illegible] ప్రాంతాలలో, [illegible] సంబంధమైన క్షేత్రాలను నిర్వహించవలసినదని వక్కాణించారు.

రోడ్లపై బస్ ప్రమాద నివారణ చర్యలు

కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 23 — ఇటీవల విజయవాడలో కారుప్రమాదాలు సంభవించిన కారణంగా కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు ఒక ప్రకటన చేస్తూ, లారీలు, ఆర్. టి. సి. బస్సులు 25 మైళ్ళ వేగంకన్నా ఎక్కువ పోరాదని, చిన్నకార్లు 30 మైళ్ళ వేగం మించరాదని, ఈ నిబంధన అతిక్రమించినవారిపై తీవ్రచర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని శిక్షించడమేగాక వాహనాల పర్మిట్స్ క్యాన్సిల్ చేయబడతాయని పేర్కొన్నారు.

వాహనాల యజమానులు తమ డ్రైవర్లకు వేగం తగ్గించి నడుపవలసిందిగా సలహాలు ఇచ్చి ప్రమాదాలు సంభవించకుండా తోడ్పడాలని ఆయన కోరారు. లారీలు ఎక్కువగా అగే ప్రదేశాలలో ప్రత్యేక లారీ స్టాండ్‌లు నిర్మించాలని, రోడ్డు మార్జనుల మీద దుకాణాలు వుండడంవల్ల జనం రోడ్డుమీద నడుస్తున్నారని, అక్రమ ఆక్రమణదారులపై మునిసిపాలిటీలు చర్య తీసుకోవాలని, అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ అమలుజరపడానికి ఎక్కువ అవకాశాలు లభిస్తాయని ఆయన విజయవాడ, బందరు, గుడివాడ మునిసిపాలిటీలను కోరారు.

శంభురెడ్డి మృతికి అసెంబ్లీ సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 — కడపజిల్లాకు చెందిన మాజీ ఎమ్. ఎల్. ఎ. శ్రీ శంభురెడ్డి మరణించినందుకు సంతాపాన్ని తెలియజేస్తూ అసెంబ్లీ నిన్న తీర్మానం చేసింది ముఖ్యమంత్రి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ శంభురెడ్డి అకాలమరణం చెందినందుకు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. శ్రీ శంభురెడ్డికి ముఖ్యమంత్రి, స్పీకర్, ప్రతిపక్షం నాయకులు జోహార్లు అర్పించారు.

సీతానగరంలో వెలనాటి అర్చక పరీక్షలు

తెనాలి, మార్చి 23 — ఏప్రిల్ 27, 28 తేదీలలో అగనంపూడిలో వెలనాటి అర్చక పరీక్షలు విజయవాడకు దగ్గరలోవున్న సీతానగరంలో జరుగుతాయని ప్రభుత్వం వెలనాటి అర్చక పరీక్షాధికారి శ్రీ అమంచి వీరరాఘవయ్య ప్రకటిస్తున్నారు. పరీక్షకు హాజరుకాగోరేవారు 15-4-1965వ తేదీ లోపు ఈ క్రింది అడ్రసుకు తమ దరఖాస్తులను పంపాలి: "అర్చకాధికారి శ్రీశంకరమంచి ఆనందరావు, శ్రీ పాతనగరం, తాడేపల్లి పోస్టు, గుంటూరు తాలుకా."

మైసూరు అసెంబ్లీలో ఆరోగ్య మంత్రి డాక్టర్ నాగప్పఆల్వా మార్చి 22 వ తేదీన మాట్లాడుతూ, హోటల్స్‌లో అపరిశుభ్రతను, ఆహార పదార్థాలలో కల్తీని నివారించడానికి త్వరలోనే సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టగలమని తెలియజేశారు.

పద్మశ్రీ నాగయ్యకు విజయవాడలో సన్మానం

28 న జరపడానికి ప్రముఖులతో ఆహ్వానసంఘం ఏర్పాటు

విజయవాడ, మార్చి 23 — ప్రముఖ సినీ కళాకారులు "పద్మశ్రీ" చిత్తూరు వి. నాగయ్యకు ఈనెల 28 తేదీ సాయంత్రం స్థానిక గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీ ఎస్. వి. రంగారావు అధ్యక్షతన విజయవాడ పట్టణప్రముఖ పౌరసంఘం సన్మానించేందుకు నిర్ణయించి నిర్మాణాలలోని ప్రముఖులతో సన్మానసంఘం ఏర్పరచి విపుల సన్నాహాలు జరుపుతున్నది. ఈ బహిరంగ సన్మాన సభలో వేలాదిగా ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా శ్రీ జి. వి. ఎస్. శాస్త్రి నేడు ప్రకటించారు.

ఈ సన్మానసంఘానికి అధ్యక్షులు శ్రీ కాడుమంచి వెంకటసుబ్బయ్య చౌదరి, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.ఎం.ఎ.ముద్దుస్ (చైర్మన్, విజయవాడ మున్సిపల్ కౌన్సిల్), కె.ఎస్.ఎన్. ప్రసాద్ (మేనేజింగ్ డైరెక్టర్, "ఆంధ్రజ్యోతి"), దానశీల శ్రీ కాకరపర్తి భావనారాయణ, శ్రీ శ్రీ చెరుకుపల్లి పట్టాభిరామయ్య, కార్యదర్శులు శ్రీ జి.వి.ఎస్. శాస్త్రి, శ్రీ నుంకర కనకారావు, శ్రీ నిరిపరపు కోటేశ్వరరావు, కోశాధికారి శ్రీ వచ్చిపుడుసు వెంకటసుబ్బారావు.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు నీలంరాజు వెంటశేషయ్య, కాట్రగడ్డ నాగభోపాలరావు, శివలంక రాధాకృష్ణ, ఉపేంద్ర జగన్మోహనరావు, శ్రీరాం భీమశంకరరావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, టి.ఎస్. రామారావు (కానమండలినభ్యులు), వీరమాచనేని సుబ్బారావు, మాజేటి రామమోహనరావు, శ్రీమతి మోటూరి ఉదయం, శ్రీయుతులు కె.వి.ఎస్.ఎస్ ప్రసాద్, వల్లూరి పూర్ణచంద్రరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, జి.కామరాజు, (పి.జి. వెనర్జీ, ఎం. ఎస్. రాజు మిస్టర్ రామకృష్ణారావు, హెచ్. టి. వాసుదేవరావు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (శాసనసభ్యులు), డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి, డాక్టర్ పి. వి. అవార్, డాక్టర్ ఎన్.సత్యనారాయణ, డాక్టర్ ఉప్పలపాటి శ్రీహరిరావు, డాక్టర్ కళా వెంకట సుబ్రహ్మణ్యం, డాక్టర్ శ్రీమతి లలితాబాయి, డాక్టర్ శ్రీమతి కోకా రాజేశ్వరి, శ్రీయుతులు టి. వెంకటేశ్వరరావు, బనవాస అప్పలస్వామి, శ్రీనివాస చక్రవర్తి, మువ్వనేని వెంకట్రామయ్య, చాంద్రపాటి బోతన్న, ఎస్. ఆంజనేయులు వంతులు, గ్రంథి లక్ష్మణస్వామి, పొన్నం వీరరాఘవయ్య, చలసాని పుమామహేశ్వరరావు (చిట్టిబ్బాయి), అనుమోలు శేషగిరిరావు గార్లు.

గుంటూరులో పారిశ్రామిక ప్రదర్శన

ఈ నెల 25 నుంచి ప్రారంభం

బందరు, మార్చి 23 — ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ నుంచి గుంటూరు వెడతారు. ఆయన అక్కడ పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభోత్సవం జరుపుతారు. 26వ తేదీకి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

ఆకాశవాణి

గురువారం, మార్చి 25

(శక 1887 చైత్ర 4)

విజయవాడ

357.1 మీ (840 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 కోడమిల్లి రామదాస్ : నాదస్వరం, 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.15 ప్రాంజలి, 8.30 ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుంచిరిలే), 1.00 కోడమిల్లి రామదాస్ : నాదస్వరం, 1.30 లలిత సంగీతం, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వస్తుతాంతం (హైదరాబాద్ నుంచి రిలే), 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 సినీ సంగీతం, 7.45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుంచి రిలే). 8.45 విశ్రాంతి సంగీతం, 8.50 పార్లమెంటులో నేడు, 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.25 విశ్రాంతిసంగీతం, 9.30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని (విజయవాడనుంచి రిలే). 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంకీర్తనం, 7.30 సుబద్ధసంగీతం, 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 విజయవాడ వలె 8.30 విజయవాడ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.30 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు. 2.00 సుగం సంగీత్. 2.20 విలాయత్ హుస్సేన్ ఖాన్, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ప్రస్తుతాంశం, 6.20 హైదరాబాద్ బి వలె, 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ బి వలె. 7.45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుంచి రిలే). 8.45 సుబద్ధసంగీత్, 8.50 పార్లమెంటులో నేడు, 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 అఖిలభారత నాటక కార్యక్రమం (విజయవాడనుంచి రిలే). 10.30 అంగంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(89.42 మీ 3355 కి లో సై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 6.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 టి. ఎస్. రంగనాయకి, 1.30 హైదరాబాద్ ఎ వలె, 2.10 టి. ఎస్. రంగనాయకి, సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు. 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 రాత్రి : కాపవేదిక, 7.40 విశ్రాంతసంగీతం, 7.45 హైదరాబాద్ ఎ వలె, 8.30 టి. ఎస్. రంగనాయకి, 8.55 హైదరాబాద్ ఎ వలె, 9.30 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన: జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ 720 కి లో సై)

ఉ॥ 6.45 మంగళ గానం, 7.30 లలితాశ్రీ : వయొలిన్, 8.00 మధురగీతం, మ॥ 1.00 మహిళామండలి, 1.30 గాన కుంజరి, 1.50 గీతమంజరి, సా॥ 5.30 శారదా సుకుమారన్, 6.05 గీతమంజరి, 9.00 శారదా సుకుమారన్, 9.30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10.30 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ 1420 కి లో సై)

ఉ॥ 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాస్ ఎ వలె 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.00 గాత్రసంగీతం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు(ఆంగ్లం) 6.35 లలితాశ్రీ : వయొలిన్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వీణ, క్లారినెట్, 7.30 గాత్రసంగీతం. 7.45 రాగం, తానం, పల్లవి. 8.30 శ్రోతల కోరిన పాటలు, 8.50 పార్లమెంటులో నేడు, 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జన గణ మన: ప్రసార సమాప్తి.



ఇండియాలో టైరుల ఉత్పత్తిలోగల ధీర్ఘానుభవంతో ఎక్కువ బరువుతో సుదూరం ప్రయాణం చేయడానికి అనువైన హైవే ట్రక్కు, మరియు బస్సు టైరులను డన్‌లప్ రూపొందించింది. రీట్రేడ్ చేయకముందే చాలా మైలేజి నివ్వడమేగాక అనేకసార్లు రీట్రేడ్ చేయడానికి వీలైన కేసింగ్ దీనికి వున్నందున, ప్రయాణం చేసిన మైళ్లకు సగటు ధర లెక్కకట్టుకుంటే, ఇది చాలా తక్కువ ధరకు గిట్టుబాటు కాగలదు.



డన్‌లప్ హైవే

ఎక్కువ బరువుతో ఎక్కువ దూరం నడిచేవి

DGC 29 781

బియ్యం ప్రమాణాల స్థానిక ఇన్‌స్పెక్టర్లు

24వ తేదీ నుంచి తమ పదవీ బాధ్యతలు స్వీకరించగలరని శ్రీ సి. నరసింహం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 22—

గడ్డు రోజులలో వినియోగానికి ఉద్దేశించిన నిల్వలను ధాన్యంరూపంలోనే వుంచాలన్న ప్రతిపాదన వున్నట్టు ప్రభుత్వ ఆహారధాన్యాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. నరసింహం నేడిక్కడ వెల్లడి చేసారు

నిల్లర్లు ఎక్కువగా పెరుగుతున్న మెమోరాండాలకి అయన జవాబియిస్తూ, ఈ నెల 24 వ తేదీ నుంచి 54 మంది స్థానికి ఇన్‌స్పెక్టర్లు తమ పదవీ బాధ్యతలను స్వీకరించ గలరని, ఎప్పటికప్పుడు బియ్యం ప్రమాణాలపై పర్యవేక్షణ జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నవని, కొనుగోలుచేసిన 48 గంటలలో రా మ్మ చెల్లించడానికి అవసరమైన చర్యలను పరిశీలిస్తున్నామని అయన అన్నారు

నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉత్తర గోదావరి జిల్లాల కలెక్టర్లు, సివిల్ సప్లయిశాఖ అధికారులు, రాష్ట్ర సివిల్ సప్లయిశాఖ కమిషనర్ శ్రీ గ్విన్ రైల్వే ఉన్నతాధికారులు నేడు యిక్కడ సమావేశమయి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాన్ని సమీక్షించారు దీ తోడు ముందు సేకరించవలసిన జిల్లా వారి కోటాలను గురించి చర్చించారు వివిధస్థాయిలలో సమన్వయ కృషికి అవసరమైన చర్యలను గురించి చర్చించారు. ఆహారధాన్యాల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి నరసింహం, శ్రీ నటరాజన్ ప్రభృతులు హోటల్‌యాగ్ ఈ సమావేశం జరిగినప్పటికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున ఒక ప్రతినిధి వారిని కలుసుకొని మెమొరాండం సమర్పించారు.

శ్రీ సి నరసింహం రైసుమిల్లర్స్ మెమొరాండాలకి జవాబుచెబుతూ, ఇంతవరకు దాదాపు 3 35 000 టన్నులను సేకరించినట్లు తెలిపారు దాంట్లో 55 వేల టన్నులను రాష్ట్ర అవసరాలకు కేటాయించారని 1 60 000 టన్నులను కేరళకు సంపడం జరిగినదని అన్నారు.

కేరళకు దాదాపు పది లక్షల టన్నుల బియ్యం గుర్తు చేయవలసి వుంటుందని, అందువేత కేరళకు ఆంధ్ర ప్రాంతం బియ్యం ఒక్కటే ఎగుమతి అవుతున్నామని భావించడం పొరపాటు అవుతుందని అయన అన్నారు.

ధరలు గురించి అయన ప్రస్తావించి, ఒకసారి నిర్ణయించిన ధరను తిరిగి మార్చడమనే ప్రసక్తి లేదని. ఇదేవిధంగా మార్చినప్పటికి ప్రతి సంవత్సరం ధరల మార్పిడికి ఒత్తిడి వుండగలదని అన్నారు.

అధిక సంఖ్యాక రైతులు తమవద్ద వున్న ధాన్యాన్ని ఇప్పటికప్పుడే విక్రయించారని అందువేత ధరల మార్పిడి సమస్య తలఎత్తదని అన్నారు

రైసుమిల్లర్స్ అధునిక యంత్రాలతో రైసుమిల్లులను స్థాపించడానికి తాము అన్నివిధాల సహకరించగలమని అయన తెలిపారు అధునిక రైసుమిల్లులు కనీసం 20 ఎకరాల విశాలమైన స్థలంలో రోజుకు కనీసం 20 టన్నులను ఉత్పత్తి చేయగలశక్తి స్థోమతలతో వుండాలని అయన అన్నారు. వీటికి తోడు ధాన్యం, బియ్యం నిల్వచేయడానికి అధునిక గోదాములు, రైలు సైడింగ్ మున్నగునవికూడా తప్పనిసరిగా వుండాలని, అట్టి రైసుమిల్లుల స్థాపనకు అన్నివిధాల సహాయం లభించగలదని అయన అన్నారు.

మూకల మార్కెటు గురించి ఒక రైసుమిల్లరు ప్రశ్నిస్తూ, తమ యంత్రాలలోను అమరోను ఎట్టి లోపంలేదని అయినప్పటికి మూకల దిగుబడి అధికంగా వున్నదని అన్నారు. దానికి శ్రీ సి. నరసింహం జవాబు చెబుతూ బియ్యాన్ని అడించడంలోనే లోపం వున్నదని అన్నారు. దానిపై మరొక రైస్ మిల్లరు మాట్లాడుతూ అధిక వర్షాలవల్ల, వరదలవల్ల ఈ సంవత్సరం ధాన్యం తడిసిపోయి మూకలు పెరిగి పోతున్నవని వివరించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కడచిన సంవత్సరం ఆర్డినెన్సులో జారీచేసిన కంపోజిషన్ పత్రాన్ని అవసరంగా వున్నదని కాగా దాని స్థానంలో మిల్లర్లు మెమొరాండం ద్వారా కోరారు.

మిల్లర్లు వంటల కాలంలో ధాన్యం కొనగోలు చేశారని, అయితే అప్పటిధరకు ఇప్పుడు ధాన్యం విక్రయించడానికి రైతులు ముందుకు రావడంలేదని, అదేవిధంగా ఇంత కాలంగా ధాన్యాన్ని నిల్వచేయడంవల్ల తరుగుదల గోదాము అద్దె మున్నగు పరోక్షపు వ్యయం పెరిగినదని, అన్ని ఖర్చులతో టన్నులతోసహా క్వింటాల్ ఇప్పుడు 45.21 పైకి అయినదని, కొనుగోలుధర 39 రూపాయలని వివరించారు.

ఈ పరిస్థితిలో క్వింటాల్ ధాన్యం 39 రూపాయలకు, బియ్యం 68 రూపాయలకు విక్రయించడం సాధ్యపడగలదా అనిలని, వారి విషయం లో వివరణ జరగాలని అయన పేర్కొన్నారు. ఇటీవల కేరళ ఎన్నికలలో ఎన్నికైన డిప్యూటీలను విడుదల చేయాలని అయన కోరారు.

శ్రీయుతులు కారవర్తి వెంకటేశ్వర్లు, గుత్తి కొండ వెంకట్రామయ్య, వి. కృష్ణమూర్తి ఎం. ఎల్ ప్రసాదరావు, కె. వి. నరసింహమూర్తి తదితరులు రైస్‌మిల్లర్స్ ప్రతినిధి వర్గంలో వున్నారు.

హరిజన బాలికల హాస్టల్స్ కార్యదర్శులు

పురుషులను నియమించడంపై అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23— హరిజన బాలికల హాస్టల్స్ కార్యదర్శులుగా పురుషులనియామకం సముచితమా, నవ్యమా- అన్న ప్రస్తావన అసెంబ్లీలో నిన్న వచ్చింది.

శ్రీ కృష్ణయ్య వేసిన ప్రశ్నపై అనేక అనుబంధ ప్రశ్నలు వచ్చాయి.

అట్టి హాస్టల్స్ కార్యదర్శులుగా 50 సంవత్సరాలు పైబడిన పురుషులను నియమించవచ్చునని సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి పద్మలక్ష్మి జవాబిచ్చారు.

శ్రీ సర్వేశ్వరరావు: వృద్ధాప్య పింఛన్‌లు ఇవ్వడానికి 65 ఏళ్ళ వయస్సుగల వారే అర్హులని ప్రభుత్వ నిబంధనలు తెలుపుతున్నాయికదా, అలాంటప్పుడు 50 ఏళ్ళ వయస్సుగల వారిని వృద్ధులుగా ఎలా పరిగణిస్తారు.

మంత్రిణి : 50 ఏళ్ళు దాటితే పర్వాలేదు, 60 ఏళ్ళు నిండిన పురుషులనే కార్యదర్శులుగా నియమించాలని శ్రీ పోతులగున్నయ్య సూచించారు.

ఈ విషయమై పరిశీలిస్తామని మంత్రిణి జవాబు చెప్పారు.

రాష్ట్రంలో అయిదవ ఉక్కు కర్మాగారం

నెలకొల్పాలని ప్రధానికి శ్రీ పిల్లలమర్రి విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 23— ఆంధ్ర ప్రదేశ్‌కు గతంలో జరిగిన అన్యాయంవల్ల ఏర్పడిన ప్రాంతీయ అసమానతను తొలగించడానికి అయిదవ ఉక్కు కర్మాగారాన్ని ఈ రాష్ట్రంలో నెలకొల్పవలసిందిగా వివరిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రధాన మంత్రికి మొన్న ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు. గోదావరి బ్యారేజి నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా అయన కేంద్రాన్ని కోరారు.

నాగార్జున సాగర్ శ్రీశైలం తదితర ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిందిగా అయన కోరారు

తెలుగు సూత్రాన్ని అమలు పరచడం కేంద్ర పర్యవేక్షణలకు జనాభా ప్రాతిపదికపై కోటా విధానం చాలా అవసరమని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

అతివాద కమ్యూనిస్టులను నిరోధించేయత్నం చేయవలసి వచ్చింది.

మంత్రులకు స్పీకర్ సలహా

తన అనుమతి పొందకుండా సభ్యులు వేసిన అనుబంధ ప్రశ్నలకు జవాబులు ఇవ్వవద్దని మంత్రులకు స్పీకర్ సలహా ఇచ్చారు.

తాను చెరుపెట్టి విలవకుండానే అనేక మంది సభ్యులు లేచి విలవడి ప్రశ్నలు వేస్తుండడాన్ని చూచి స్పీకర్ ఈ సలహా చెప్పారు.

రాజీ ప్రయత్నానికి హోటల్స్ వారి తిరస్కృతి

పాల వర్తక సంఘం ప్రకటన సహకారానికై రైతులకు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 23— ప్రముఖ సభ్యుడు శ్రీ వీరమూవనేని వెంకటరత్నం ఉద్యవర్తిగా తాము తుత్నించిన రాజీ ప్రయత్నాన్ని హోటల్ యజమానులు తిరస్కరించారని, తామే స్వయంగా వల్లెలో పాలు కొనుగోలు చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారని, ఈ సమస్యా పరిష్కారంలో రైతులు తమంతట తాముగా చొరవ తీసుకొని పాలవర్తకులు న్యాయం కలిగేటట్టు సహకరించవలసినదిగా పాలవర్తక సంఘంవారు రైతులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కృష్ణా బృందావన పాల వరఘ వర్తకుల సంఘం తరపున ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ పిల్లలక్ష్మీపతి నేడు విడుదలచేసిన ఒక ప్రకటనలో ఇలా విజ్ఞప్తి చేశారు:

"గత రెండు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పెరగడం వలన గ్రామ రైతులు పెద్దపాలేర్లు అడుగుతున్నందున మీవద్ద లీటర్ 60 పైసలకు మేము కొనడానికి నిశ్చయించుకొని, దానికి అనుగుణంగా హెచ్చుధరేట్ల కొరకు విజయవాడ హోటల్ యజమానులను కోరడం జరిగింది. వారు అందుకు అంగీకరించనందున మేము పాలవరకు విజయపురం చేశాము. మేము రాజీకి ఎంత ప్రయత్నించినా హోటల్ యజమానులు అందుకు సుముఖంగా లేరు.

"ఈ స్థితిలో హోటల్ వ్యాపారంచేసే అనుభవం కలిగిన, ప్రముఖ వర్తకులు శ్రీ వీరమవనేని వెంకటరత్నం గతరాత్రి ఉభయ సంఘ ప్రతినిధులతో రాజీకి సంప్రతింపులు జరిపారు. హోటల్ యజమానులు 66 పైసలకు పెంచ ఎక్కువరేటు ఇవ్వలేమని చెప్పారు. అ తరువాత ఉభయులం శ్రీ వెంకటరత్నంగారి తీర్పుకు అంగీకరించడం మంచిదని ఒక అంగీకారానికి వచ్చాము అయితే ఆ సమయంలో రాత్రి అయిన చెప్పిన ఒప్పందికను హోటల్ యజమానులు అంగీకరించలేదు

"ఒక వివాదం వచ్చినప్పుడు మధ్యవర్తి నిర్ణయానికి బద్ధులవడం న్యాయం. కాని శ్రీ వెంకటరత్నంగారి తీర్పుకు మేము సిద్ధపడినా వారు అంగీకరించలేదు.

"వారు సమస్య పరిష్కారం కాకుండా సమ్మెను కొనసాగించనే తమ ఇష్టప్రకారం రేటుకు గ్రామాలలో పాలు తెచ్చి మమ్మల్ని బలహీన పరచడానికి పూనుకొన్నారు. చిన్న కార్లతో వెళ్ళి గ్రామాలలో తాత్కాలికంగా హెచ్చురేట్లు పెట్టి పాలు తెస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ విధంగా చేయడంలో వారిఅసలు ప్రాయం ఏమిటో. ఈ ఎత్తుగడలు ఎందుకు వేస్తున్నారో గ్రామరైతులు తెలుసుకొని అనాసక్తిగా ఈ వృత్తిలో వున్న మేము మా వృత్తిని కోల్పోకుండా మాకు తగిన సహకారం ఇచ్చి తోడ్పడవలసినదిగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాము."

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి)	100 కి॥ గ్రా॥	74.00
అక్కుపట్ట		63.00

వ్యవసాయ మంత్రి విమానయానాలు

అసెంబ్లీలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23— వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి తరచు విమానయానాలు చేయడానికి, రాష్ట్రంలో ధరలు పెరగడానికి ఏమైనా సంబంధం వుందా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ నిన్న అసెంబ్లీలో ప్రశ్నించారు.

గత మూడేళ్ళలోను వివిధరాష్ట్రాలమంత్రులు ప్రయాణాలమీద వెచ్చించిన మొత్తాల వివరాలను ముఖ్యమంత్రి తెలుపగానే ఈ ప్రశ్నను శ్రీ సత్యనారాయణ వేశారు.

1963-64 లో అప్పటి ముఖ్యమంత్రి ప్రయాణాల నిమిత్తం అయిన ఖర్చు తర్వాత శ్రీ బలరామిరెడ్డి వేసిన ఖర్చు వెల్లడి.

శ్రీ బలరామిరెడ్డి 31సార్లు విమాన ప్రయాణాలు చేశారు. ఇందు నిమిత్తం 5 463 రూపాయలు ఖర్చయింది.

శ్రీ వంకా సత్యనారాయణ : వ్యవసాయ మంత్రి తక్కువసార్లు ప్రయాణాలు చేస్తే ఆహారపదార్థాల ధరలు తగ్గుతాయేమో!

ముఖ్యమంత్రి : దానికీ దీనికీ సంబంధంలేదు రెండూ వేరు వేరు అంశాలు అనేక సమావేశాలకు హాజరవవలసి వచ్చినందున వ్యవసాయ మంత్రి విమానయానాలు చేయవలసి వచ్చింది.

స్థానికసంస్థల ఎన్నికలు

ఎలెక్షన్ కమీషన్‌కు సంబంధం లేదని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23—పంచాయతీలకు మునిసిపాలిటీలకు,కార్పొరేషన్‌లకు జరిగే ఎన్నికలతో ఎలెక్షన్ కమీషన్‌కు సంబంధం లేదని వాటికి ప్రత్యేక శాసనాన్నవలసి కేంద్రన్యాయశాఖామంత్రి శ్రీ ఎ.డి.నేన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఒకప్రశ్నకు అయన సమాధానమిస్తూ పంచాయతీలను నిర్వహించే బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదని. పరోక్షంగానైనా పంచాయతీ ఎన్నికలలో అక్రమం జరిగినట్లు వెల్లడైతే అలాంటివాటిని నివారించడానికి ఆయా రాష్ట్రాల శాసన సభ్యులు తగు చర్యలు గైకొనగలవనడంలో తనకు సందేహం లేదని అయన అన్నారు.

ధరలు

విజయవాడ, మార్చి 23—

బులియన్ మార్కెట్

పండి 1 కి॥ గ్రా॥	368.00
,, 10 గ్రా॥	2.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	215.00
పాతవి	295.00
కాజమండ్రిలో కొత్తవి	180.00
పాతవి	290.00
అమలాపురంలో కొత్తవి	180.00
పాతవి	280.00
పాలకొల్లులో కొత్తవి	175.00
పాతవి	280.00

ధాన్యం ధరలు

అక్కుపట్ట	75 కి॥ గ్రా॥	29.26
సంబర్లు	(కిచిడి)	33.75

అపరాలు

కందులు	100 కి॥ గ్రా॥	67.00
మినుములు		56.00
పెసలు		69.00
శనగలు కొత్తవి		94.00
పేడుశనగకాయ కొత్తవి		67.39
పేడుశనగపప్పు		106.25
పేడుశనగ నూనె		212.50

"స్త్రీలు, సహకారం"

25 న అఖిలభారత సదస్సు శ్రీమతి ఇందిరాగాంధీచే ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 23—"స్త్రీలు, సహకారం" అనే అంశంపై రెండురోజులపాటు 25 వ తేదీనుంచి ఇక్కడ సదస్సు జరుగుతుంది. సహకార ఉద్యమంలో మహిళలు సమర్థవంతంగా పాల్గొనడానికి అనుకూల కార్యక్రమాన్ని రూపొందిస్తారు.

కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు.

జాతీయ కోఆపరేటివ్ యూనియన్ వారి మహిళా విభాగం ఆధ్వర్యాన ఈ సదస్సును నిర్వహిస్తున్నారు, దేశంలోని మహిళా సహకార సంస్థల తదితర సంస్థల ప్రతినిధులు హాజరవుతారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ డైరెక్టర్ శ్రీమతి అర్చార్య మజ్మాయ్ అధ్యక్షత వహిస్తారు.

మద్రాస్ మార్కెట్

ఓపెనింగ్

మద్రాసు, మార్చి 23—

పేడుశనగనూనె	220.00
పేడుశనగపిండి	36.00
అముదం	170.00
పేడుశనగపప్పు	91.00

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayavada-2. Editor: Narla Venkateswara Rao.